TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక


# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 197 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, జూన్ 18, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-





# జగన్ హయాంలో.. పోలవరం సర్వనాశనం

- రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తి కాదు
- కలల ప్రాజెక్టును పూర్తిగా దెబ్బతీసారు
- వేలకోట్లు వృధా చేసిన నాటి పాలకుడు
- గట్టిగా కష్టపడితే మరో నాలుగేళ్లు పడుతుంది
- పోలవరంపై అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు అనేక సంక్షోభాలను ఎదుర్కొందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం తాను పడిన కష్టాన్ని జగన్ బూడిదలో పోసిన పన్నీరు చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి ఆటంకాలు రాకూడదనే ఉద్దేశంతో తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేలా ఆనాడు కేంద్రాన్ని ఒప్పించాను. ప్రాజెక్టు మొదలు పెట్టిన దగ్గర నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురయ్యాయి. జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో చేర్చడంతో తెదేపా హయాంలోనే 72 శాతం ప్రాజెక్టును పూర్తి చేశాం.15 లక్షల క్యూసెక్కులు స్పిల్ వేపై డిశ్చార్జ్ అవుతాయని అన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతి వివరాలను జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మీడియాతో చంద్రబాబు మాట్లాడారు.

- పోలవరం, పీపుల్స్ మోటివేషన్

2

## నేటి కేబినేట్ భేటీ 22కు వాయిదా

- 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**అమరావతి,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక మంత్రి వర్గం తొలి సమావేశంపై కసరత్తు జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 18న జరగాల్సిన ఏపీ క్యాబినెట్ భేటీ వాయిదా పడింది. జూన్ 22న ఏపీ కేబినెట్ తొలి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఇంకా కొందరు మంత్రులు బాధ్యతలు తీసుకోకపోవడం, ఆయా శాఖల వారీగా నివేదికలు తయారు చేయడానికి సమయం పట్టేలా కనిపిస్తోంది. దాంతో చంద్రబాబు క్యాబినెట్ తొలి భేటీ నాలుగు రోజులు వాయిదా పడినట్లు సమాచారం. జూన్ 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభించాలని భావిస్తున్నారు. దాదాపు 5 రోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. దీనిపై ఏపీ ప్రభుత్వ వర్గాల నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక జూన్ 18న కేబినెట్ తొలి సమావేశం జరపాలని నిర్ణయించారు.


## ప్రోటెం స్పీకర్‌గా సురేశ్ పేరు పరిశీలన

**న్యూఢిల్లీ,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

18వ లోక్‌సభ తొలి సమావేశాలు ఈ నెల 24 నుండి ప్రారంభం కానున్నాయి. 26న లోక్‌సభ కొత్త స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. అప్పటి వరకు ప్రొటెం స్పీకర్‌గా కాంగ్రెస్ నేత కె. సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు సంబంధిత వర్గాలు సోమవారం తెలిపాయి. కేరళలోని మవెలికర ఎంపి అయిన కె.సురేష్? దీర్ఘకాలం పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించనున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. అనంతరం ప్రధాని మంత్రి మండలి, ఇతర ఎంపిలతో ఆయన ప్రమాణం చేయించనున్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

- ఈదురుగాలులతో భారీ వృక్షం నేలమట్టం



**హైదరాబాద్,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. గత మూడురోజులుగా ఉకకపోత, ఎండలతో ఉన్నజనానికి ఊరటనిచ్చింది. సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృత్తమే భారీ వాన కురిసింది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత భారీ వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రేటర్ హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.నగరంలోని జూబ్లీహిల్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఒః నగర్, కొత్తపేట, దిల్ సుఖ్ నగర్, మలక్ పేట, సంతోష్ నగర్, ఐస్ సదన్, ఉప్పల్, కాప్రా, మేడ్చల్, మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కొండాపూర్, మియాపూర్, బీహెచ్ఈఎల్, సికింద్రాబాద్, బేగంపేట, అమీర్‌పేటలో భారీ వర్షం పడుతోంది. ఫిలింనగర్‌లో భారీ వర్షం పడింది. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా జీహెచ్ఎంసీ అలర్ట్ అయింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దంటూ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ బల్దియా సూచించింది.. రాగల గంటపాటు నగరవ్యాప్తంగా భారీ వర్షం పడుతుందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. వర్షం పడుతుండటంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య నెలకొంది.ఈదురుగాలుల కారణంగా టోలిచౌకి- గోల్కొండ ఎండీ లైన్స్‌లో 200 ఏళ్ల నాటి వృక్షం నేలకూలింది.

## గంజాయి విక్రయాలకు చెక్ పెడతాం

- అన్ని నియోజకవర్గాల్లో ప్రజాదర్బార్ పరిశీలన
- మంత్రి నారా లోకేశ్ వెల్లడి



## కాలువ నీళ్లే తాగునీరు



**పాములపాడు, జూన్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

పాములపాడు మండలంలోని వాడాల గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులకు తెలుగు గంగ నీళ్ళు వదులుతున్నారని కాలనీవాసులు సోమవారం ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని వాటిని తాగడం వల్ల డయేరియా సంబంధిత వ్యాధులు సంభవించే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటిని సరఫరా చేయాలని వారు కోరారు.

## మద్దిలేటి నరసింహస్వామిని దర్శించుకున్న రోడ్డు భవనాల శాఖ మంత్రి-బిసి



**బేతంచర్ల, జూన్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచర్ల మండల పరిధిలోని వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహ స్వామిని ఆలయాన్ని రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, కుటుంబ సమేతంగా ఆలయాన్ని దర్శించుకున్నారు.మంత్రి హోదాలో మొదటిసారిగా కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి, ఆలయ అర్చకులు వేద పండితులు కార్యనిర్వాహణ అధికారి రామాంజనేయులు, ఆలయ సాంప్రదాయపద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు జరిపించారు. వేద పండితులచే ఆశీర్వాదాచాలిచ్చే ఆలయ కార్య నిర్వహణ అధికారి రామాంజనేయులు, వారికి స్వామి వారి మెమొంటను అందజేశారు. స్వామివారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సంక్షేమ అభివృద్ధి పలాలతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# జగన్ హయాంలో పోలవరం సర్వనాశనం





- రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తి కాదు
- కలల ప్రాజెక్టును పూర్తిగా దెబ్బతీసారు
- వేలకోట్లు వృధా చేసిన నాటి పాలకుడు
- గట్టిగా కష్టపడితే మరో నాలుగేళ్లు పడుతుంది
- పోలవరంపై అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

**పోలవరం,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు అనేక సంక్షోభాలను ఎదుర్కొందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం తాను పడిన కష్టాన్ని జగన్ బూడిదలో పోసిన పన్నీరు చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి ఆటంకాలు రాకూడదనే ఉద్దేశంతో తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేలా ఆనాడు కేంద్రాన్ని ఒప్పించాను. ప్రాజెక్టు మొదలు పెట్టిన దగ్గర నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురయ్యాయి. జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో చేర్చడంతో తెదేపా హయాంలోనే 72 శాతం ప్రాజెక్టును పూర్తి చేశాం. 15 లక్షల క్యూసెక్కులు స్పిల్ వేపై డిశ్చార్జ్ అవుతాయని అన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతి వివరాలను జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. రాజకీయాల్లో ఉండదగని వ్యక్తి వచ్చి రాష్ట్రానికి శాపంగా మారారు. వైకాపా ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ చేపట్టారు. ఏజెన్సీతోపాటు సిబ్బందినీ మార్చారు. డయాఫ్రమ్ వాల్‌ను గత ప్రభుత్వం కాపాడుకోలేదు. పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారు. ఈ ప్రాజెక్టుపై నేను వందసార్లు సమీక్షించా.. 30 సార్లు సందర్శించా. రూ.446 కోట్లతో మరమ్మతులు చేసినా బాగవుతుందనే పరిస్థితి లేదు. సమాంతరంగా డయాఫ్రమ్ వాల్ కడితే రూ.990 కోట్లు ఖర్చవుతుంది. గతంలో ప్రాజెక్టు నిర్మాణం కొనసాగి ఉంటే 2020 చివరినాటికి పూర్తయ్యేది. పోలవరం పూర్తికి నాలుగు సీజన్లు కావాలని అధికారులు చెబుతున్నారు. అన్నీ సవ్యంగా జరిగితేనే నాలుగేళ్లు పడుతుందని అధికారులు అంటున్నారని అన్నారు. ఎలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదో ఇదొక కేస్ స్టడీ. రూ.వేల కోట్ల ప్రజాధనం వృథా అయ్యింది. అప్పుడే ప్రాజెక్టు చేపడితే తక్కువ ఖర్చుతో పూర్తయ్యేది. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగింది. నష్టం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీని మార్చవద్దని కేంద్రం రాష్ట్రానికి చెప్పింది. అలా మార్చితే ప్రాజెక్టుకు జవాబుదారీ తనం ఉండదని చెప్పారు. ఏజెన్సీలను మార్చడమే ప్రాజెక్టు ఆలస్యానికి కారణం. దీనికి బాధ్యత ఎవరు తీసుకుంటారు?. ప్రజలనే కాదు, మీడియాను, ప్రతిపక్ష నేతగా నన్ను కూడా ఇక్కడికి రానీయలేదు. ప్రస్తుతం ప్రాజెక్టు అంతా క్లిష్టంగా మారిపోయింది. ఈ చిక్కుముడులు అన్నీ విప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు నీరు ఇవ్వాలని కలలు కన్నా. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి చెందిన ప్రాజెక్టు ఇదని చంద్రబాబు అన్నారు. ఇక డ్యామ్ ఎత్తు 45.72 మీటర్ల డ్యాం ఎత్తు ఉంటే 194 టీఎంసీల నీరు నిల్వ ఉంటుందని, ఆ ఎత్తును తగ్గించడానికి ప్రయత్నించారని చంద్రబాబు అన్నారు. స్పిల్ వే ద్వారా 50 లక్షల క్యూసెక్కుల నీరు వెళ్లేలా డిజైన్ చేశామని, చైనాలో త్రీ గార్జియస్ ప్రాజెక్టు ద్వారా మాత్రమే అంత ఎక్కువ వాటర్ డిశ్చార్జి అవుతోందని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉండ తగని వ్యక్తి రాజకీయాల్లోకి వస్తే ఇలాగే జరుగుతుందని మాజీ సీఎం జగన్‌పై సీఎం చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. 'ఆయన రావడం తప్పు కాదు. క్షమించరాని నేరం. అప్పటి నా కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారు. వైసీపీ ప్రభుత్వం రావడమే రివర్స్ టెండరింగ్ అన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు రోజుల్లోనే కాంట్రాక్టు ఏజెన్సీని మార్చేశారు. 2020 వరదల్లో డయాఫ్రం వాల్ 35 శాతం పాడయ్యింది. రూ.480 కోట్లతో అత్యవసరంగా నిర్మిస్తే దానిని అలా చేశారు' అని వివరించారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని సీఎం చంద్రబాబు వివరించారు. కొంతమేర కాపర్ డ్యాం కట్టకపోవడంతో వరద తాకిడికి డయాఫ్రం వాల్ దెబ్బతిందని వివరించారు. దెబ్బతిన్న దానికి సమాంతరంగా మరోటి నిర్మిస్తే రూ.447 కోట్లు వ్యయం అవుతుందని, మొత్తం అంతా కట్టాలంటే రూ.990 కోట్లు అవుతుందని చెప్పారు. రెండు కాపర్ డ్యామ్‌లను రూ.550 కోట్లతో నిర్మించారని పేర్కొన్నారు. రూ.2 వేల కోట్లు కాపర్ డ్యాం గ్యాప్ నిర్మాణానికి అవుతుందని, ఇప్పుడు ప్రాజెక్టు పూర్తి కావాలంటే 4 ఏళ్ల సమయం పడుతుందని చెబుతున్నారని తెలిపారు. కాపర్ డ్యాం సీపేజీలు ఉన్నాయి.. వరదలు వస్తే మరింత నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత నష్టం చేయాలో అంత నష్టం ప్రాజెక్టుకు చేకూర్చారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం ఏడాదికి సరాసరిన రూ.13,683 కోట్లు ఖర్చు చేశామని, పోలవరం ప్రాజెక్టులో ఎలాంటి రహస్యాలు లేవు.. కేస్ స్టడీగా అందరికీ తెలియాలి చంద్రబాబు వివరించారు. ప్రాజెక్టు పూర్తిగా అస్తవ్యస్తమైందని, ప్రాజెక్టు కొట్టుకుపోతే ఇక రివర్స్ టెండరింగ్ ఏమిటీ? అని చంద్రబాబు ప్రశ్నించారు. కాపర్ డ్యాం గ్యాప్‌లు నింపే సమయంలోనే కాంట్రాక్టర్‌ను మార్చేశారని, పోలవరం ప్రాజెక్టు గురించి ఏమీ తెలియకపోవడం అతని ఇజం, మూర్ఖత్వం అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సరిగ్గా అమలు చేయకుండా ప్రాజెక్టుని మరింత క్లిష్టంగా మార్చారని మండిపడ్డారు. మొత్తంగా పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి చాలా సమస్యలు ఉన్నాయని, వాటన్నింటిని పరిష్కరించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. జగన్ రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తి కాదని, అందుకే అతడికి ఈ పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

## గంజాయి విక్రయాలకు చెక్ పెడతాం



- అన్ని నియోజకవర్గాల్లో ప్రజాదర్బార్ పరిశీలన
- మంత్రి నారా లోకేశ్ వెల్లడి

**అమరావతి,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

రాబోయే 100 రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి విక్రయాలకు చెక్ పెడతామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రజా దర్బార్‌ను అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. బక్రీద్ సందర్భంగా మంగళగిరి ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముగ్గురు తెదేపా కార్యకర్తలను వైకాపా నేతలు హత్య చేసినా సంయమనం పాటిస్తున్నామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నడుచుకుంటున్నామని చెప్పారు. తమ కార్యకర్తలకు ఆగ్రహం వ్యక్తం చేస్తే వాళ్లు ఎక్కడ ఉంటారో తెలుసుకోవాలన్నారు. రుషికొండ ప్యాలెస్ వ్యవహారంలో ఇంకా బయటికి రావాల్సిన చిత్రాలు చాలా ఉన్నాయని వ్యాఖ్యానించారు. మంగళగిరి ప్రజల కోసం మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్'కు అనూహ్య స్పందన లభిస్తోంది. గత రెండు రోజులుగా ఆయన ప్రజా దర్బార్ పేరిట ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న విషయం తెలిసిందే. సోమవారం కూడా నియోజకవర్గానికి చెందిన ప్రజలు ఉండవల్లిలోని ఆయన నివాసానికి తరలివచ్చి తమ సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. జీతాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు, బదిలీల కోసం ఉపాధ్యాయులు, ఉపాధి కల్పించాలని నిరుద్యోగులు ఆయనకు విన్నవించారు. విద్య, వైద్య ఖర్చులకు సాయం అందించాలని పలువురు కోరారు. వైకాపా నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూములను బలవంతంగా లాక్కున్నారని, తమకు న్యాయం చేయాలని పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. అందరి సమస్యలను ఓపికగా విన్న లోకేశ్... సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతామంటూ వారికి భరోసా ఇచ్చారు.

## తొత్తులుగా వ్యవహరించిన వారు వెళ్లిపోవచ్చు

**సింహాచలం అప్పన్న సేవలో మంత్రి వంగలపూడి అనిత**




**సింహాచలం,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

గత ప్రభుత్వంలో కొందరు పోలీస్ అధికారులు దురుసుగా ప్రవర్తించారని, స్వామి సేవలో తరించారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అలాంటి వారు మారాలని లేకుంటే ఉద్యోగం వదిలి వెళ్లాలని అన్నారు. ఇకపోతే రాష్ట్రంలోని ప్రజలందరికీ మంచి జరగాలని సింహాద్రి అప్పన్న స్వామిని కోరుకున్నానని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సింహాచలంలో స్వామి వారిని ఆమె దర్శించుకున్నారు. తొలుత ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అనిత మీడియాతో మాట్లాడారు. మంత్రి పదవి వచ్చిన తర్వాత అప్పన్న స్వామిని దర్శించుకోవాలని ఇక్కడికి వచ్చానని తెలిపారు. సింహాచలం దేవస్థానం భూములు ఒక్క గజం కూడా అన్యాక్రాంతం కాకుండా చూస్తానన్నారు. పంచగ్రామాల భూ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో కొంతమంది పోలీసు అధికారులు ఆ పార్టీ నేతలకు తొత్తులుగా పనిచేశారని అనిత విమర్శించారు. ఇప్పటికీ వారిలో వైకాపా రక్తం ప్రవహిస్తున్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. జగన్‌పై ఇంకా ప్రేమ ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి ఆ పార్టీ కోసం పనిచేసుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతల విషయంలో ఎవరు తప్పుచేసినా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ముఖ్యంగా మహిళలకు అన్యాయం జరగకుండా చూస్తానని తెలిపారు.

## కేబుల్ బ్రిడ్జ్ పై మహిళ ఆత్మహత్యా యత్నం

**హైదరాబాద్,జూన్17(పీపుల్స్ మోటివేషన్) :**

దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్ పై ఓ మహిళ ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. అది గమనించిన ట్రాఫిక్ పోలీసులు ఆమెను కాపాడారు. నిద్రమాత్రలు మింగి కేబుల్ బ్రిడ్జ్ ఫుట్ పాత్ పై ఆ మహిళ పడిపోయింది. మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు ఆమెను గుర్తించారు. స్లీపింగ్ ట్యాబెట్లు తీసుకుందని తెలిసి.. వెంటనే చికిత్స కోసం కోసం ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. పోలీసులు మహిళ వివరాల గురించి ఆరాతీసున్నారు. గతంలో కూడా చాలామంది ఇక్కడ చాలామంది హత్మహత్యకు ప్రయత్నించారు.

## పార్టీ మారుతున్నానంటూ దుష్ప్రచారం ఆపడి

**మీ వ్యూస్ కోసం ఇంతగా అబద్దాలా: హరీష్ రావు**

**హైదరాబాద్,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడిన ఆయన.. సంచనాల కోసం తనపై మీడియా, సోషల్ మీడియాలో, యూట్యూబ్ ఛానల్ లో ఏవేవో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ లోకి, బీజేపీలోకి వెళ్తున్నానని ఏదేదో ప్రచారం చేస్తున్నారు.. దయచేసి ఇలాంటి తంబ్ నెయిల్ పెట్టి మీ లైక్స్ , వ్యూస్ కోసం నాయకుడి క్రెడిబిలిటి దెబ్బతీయొద్దని సూచించారు. ఏదైనా ఉంటే తనను అడిగి రాయాలని సూచించారు. ఇలాంటివి మానుకోకపోతే వారిపై లీగల్ గా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. నిరుద్యోగ యువతి, యువకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యువత ఆందోళన చెందుతున్నారన్నారు. ఎన్నికల టైమ్ లో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రూప్స్ పోస్టులు పెంచాలని అడిగిన కాంగ్రెస్ .. ఇప్పుడు ప్రభుత్వంలో ఉండి ఎందుకు స్పందించడం లేదని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీయాలని అభ్యర్థులు తమ వద్దకు వచ్చి కోరారని అన్నారు. గ్రూప్స్ పరీక్షలకు మధ్య వ్యవధి ఉండాలని అభ్యర్థులు కోరుతున్నారని తెలిపారు.

## హత్యాచారానికి గురైన బాలిక కుటుంబానికి పర్యార్శ

**అండగా ఉంటామన్న మంత్రి సీతక్క**

**గంజాయి, డ్రగ్స్ వల్లనే అత్యాచార కేసులని వ్యాఖ్య**

**మహబూబాబాద్,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

హైదరాబాద్‌లో హత్యాచారానికి గురైన బాలిక కుటుంబాన్ని మంత్రి సీతక్క పరామర్శించారు. మరిపెడ మండలం ఎల్లంపేటలోని బాధిత గిరిజన కుటుంబాన్ని మంత్రి సీతక్క స్వయంగా వెళ్లి ఓదార్చారు. ఈనెల 7న మియాపూర్ నడిగడ్డతండాలో బాలికపై హత్యాచారం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించడం, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. దీంతో తాజాగా మంత్రి సీతక్క బాధితుల స్వగ్రామానికి వెళ్లి వారిని పరామర్శించారు. బాలికలపై అత్యాచారం, హత్యలకు కారణం గంజాయి, డ్రగ్స్ అని మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్ లోని మియాపూర్ నడిగడ్డ తండాలో జూన్ 7న బాలికపై అత్యాచారం, హత్య జరిగిన సంగతి తెలిసిందే.. దీంతో మహబూబాబాద్ మరిపెడ మండలం ఎల్లంపేటకు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు సీతక్క. సీఎం రేవంత్ రెడ్డి గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నారు. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి పూర్తి స్వేచ్ఛనిచ్చారు. బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది అని భరోసా ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా మర్రి పేడ మండలం లక్ష్మ తండాకు చెందిన నరేష్,శారద దంపతులు కూలి పనుల కోసం 20 రోజుల క్రితం మియాపూర్ పరిధిలోని నడిగడ్డ తండాకు వచ్చి ఉంటున్నారు. జూన్ 7న ఇంటి నుంచి బయటకు వెళ్లిన బానోతు వసంత తిరిగి రాలేదు. పోలీసులు దర్యాప్తు చేయగా.. బాలిక వసంత మిస్సింగ్ అయిన ప్రాంతానికి కిలోమీటర్ల దూరంలో ఆమె మృతదేహం లభ్యమైంది. బాలిక మృతదేహం సగం ఖాళీ ఉంది. పాపను ఎవరో అత్యాచారం చేసి చంపారని పోలీసులు ప్రాథమికంగా నిర్దారించారు. మంత్రి వెంట ఎంపి బలరామ్ నాయక్ తదితరులు ఉన్నారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

మంగళవారం । జూన్ । 18 । 2024




## పత్తికొండలో భక్తిశ్రద్ధలతో..

# బక్రీద్ వేడుకలు





**పత్తికొండ, జూన్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండలో సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక పాతపేటలోని అహలే సున్ని జామియా మసీద్ ఈద్గా నందు హాఫీజ్ ఫారూఖ్ నిజామీ బక్రీద్ పండుగ విశిష్టతను, ప్రాముఖ్యతను ప్రసంగించారు. స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగ నిరాతిని వ్యాపింప చేయడమే బక్రీద్ పండుగ ఉద్దేశమని అన్నారు. అల్లా ఆదేశం ప్రకారం హజరత్ ఇబ్రహీం ప్రవక్త తన కుమారుడైన హజరత్ ఇస్మాయిల్ ను బలి ఇవ్వడానికి తీసుకెళ్లే సాంప్రదాయాన్ని స్మరిస్తూ ప్రపంచంలో నలుమూలల ఉండే ముస్లింలు ఈ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున సామూహిక ప్రార్థనలో ముస్లింలు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో జామియా మసీద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు. బక్రీద్ విశిష్టత: ఖురాన్ ప్రకారం భూమిపై అల్లాహ్ ప్రవక్తలలో ఇబ్రహీం అలైహిస్సలాం ఒకరు. ఆయనే ఇప్పటి సౌదీ అరేబియాలోని మక్కా పట్టణంలో కాబా అనే ప్రార్థన మందిరాన్ని నిర్మించారు. ఇబ్రహీం ప్రవక్త కుమారుడు ఇస్మాయిల్. ఇబ్రహీం ప్రవక్తను అల్లాహ్ పలు రకాలుగా పరీక్షిస్తాడు. అందులో భాగంగా ఒకరోజు కలలో తన కుమారుడైన ఇస్మాయిల్ మెడపై కత్తితో కొస్తు ఉన్నట్టు కల వచ్చింది. అల్లాహ్ ఖుర్బానీ కోరుతున్నాడని ఒంటెను బలి ఇస్తాడు. మళ్లీ మళ్లీ అదే కల రావడంతో తన కుమారుడైన ఇస్మాయిల్ ను అల్లా బలి కోరుతున్నాడని భావించి కొడుకును బలి ఇవ్వబోతాడు, ఆ త్యాగాన్ని మెచ్చి అల్లాహ్ ఇస్మాయిల్ స్థానంలో ఓ జీవాన్ని బలి ఇవ్వమని జిబ్రయిల్ అనే దూత ద్వారా ఇబ్రహీం తెలియజేస్తాడు. అప్పటినుండి బక్రీద్ పండుగ పర్వదినాన జీవాన్ని బలి ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. బక్రీద్ పర్వదినాన ఖుర్బానీ కు గల ప్రాధాన్యం: బక్రీద్ పండుగ పర్వదినాన ముస్లింలు ఖుర్బానీ కు అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. ఒక పొట్టేలు మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి అందులో ఒక భాగాన్ని నిరుపేదలకు పంచి పెడతారు. రెండో భాగాన్ని బంధువులకు ఆత్మీయులకు పంచి పెడతారు. మూడో భాగాన్ని తమకోసం ఉంచుకుంటారు. దీనిని కుర్బానీ అంటారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన హజ్ యాత్ర ఈ నెలలోని చేపడతారు.

## ముస్లిం సోదరులు ఆనంద ఉత్సవాలలో బక్రీద్ పండుగ

- **అల్లా (దేవుడు) ఆజ్ఞను శిరసా వహించినవాడే సంతుష్టుడవుతాడు**

**పెబ్బేరు, జూన్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో సోమవారం ముస్లింలు ఘనంగా బక్రీద్ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా జామియా మజీద్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తదనంతరం పండగ యొక్క విశిష్టతను గుర్తుచేసుకొని పూర్వం ఒక ప్రవక్త ఇబ్రహీం, భక్తుడు అలైఇస్సలాం, దేవుని పట్ల విశ్వాసనీయత కలిగి ఉండటం చేత అల్లా ఆయనకు పెట్టిన ఎన్నో కఠిన పరీక్షలకు నెగ్గి విశ్వసనీయత చాటుకోవడంతో, ఆయన కలలోకి వచ్చి నీకు అత్యంత ప్రీతి,ఇష్టమైన, దానిని త్యజించమని కలలో తెలపడంతో, అలైహిసలాం,కు అత్యంత ప్రియమైన ఒక్క కుమారుడు,తండ్రి కళ్ళకు గంతలు కట్టుకొని వధించి కళ్ళు తెరిచేసరికి కుమారుడు పొట్టేలు కనిపించడంతో ఆశ్చర్యంతో కుమారుని ఆలింగనం చేసుకుని దేవుడిపై ఉన్న భక్తిని చాటుకోవడం జరిగింది. అదేవిధంగా ఏ మతం వాళ్లైనా ఏ కులం వాలైనా మతాలకు అతీతంగా దైవభక్తితో దేవుడి ఆజ్ఞను శిరసా వహించి శాంతి సామరస్యాలతో నడుచుకొని మంచి మార్గంలో నడిచినప్పుడే దేవుని పట్ల సంతుష్టుడవుతాడు. వారి యొక్క ప్రార్థనలో తెలుసుకొని, ఒకరికొకరు అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాపోలీస్ బందోబస్తు నిర్వహించారు.



## ఫ్యాలెస్ నిర్మాణాలే జగన్ రాచరిక పాలనను గుర్తు చేస్తాన్నాయి..

- **మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి**

**నంద్యాల, జూన్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జగన్ పాలనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాడు. ప్రజలు ఛీ కొట్టి జగన్ పాలనను తిరస్కరించారు. జగన్ ఆయన సమాధి ఆయనే కట్టుకున్నారు. జగన్ పొగరబోతు తనం ఆయన పతనానికి కారణం ప్రజల డబ్బుతో వైజాగ్ లోని రుషికొండ ఫ్యాలెస్ నిర్మాణాలే జగన్ రాజరిక పాలనను గుర్తు చేస్తాన్నాయి. ప్రభుత్వం రైతుల భూములు గ్రామాల్లో సర్వేచేస్తే రైతుల పొలాలకు వేసే హద్దుల రాళ్ళకు, పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ పేరు, ఫోటో నా జగన్ ప్రజాపాలనా లేక రాజరిక పాలనా బడిపిల్లలకు అందించే చెక్కిలు, కోడి గుడ్లపై కూడా జగన్ బొమ్మలా జగన్ తనంతట తాను కట్టుకున్న అందమైన సమాదే రుషి కొండ ఫ్యాలెస్ జగన్ ఇదేళ్ళు అన్ని వ్యవస్థలను నాశనం చేసి దుర్మార్గ పాలన చేశారు. మళ్ళీ రాష్ట్రమంతా తిరుగుతా అంటున్న జగన్ కు చేదు



అనుభవం తప్పదు, గతంలో కోడికత్తి, గులకరాయి డ్రామాలు ప్రజలు చూసారు, మళ్ళీ జనం మధ్యకు వస్తే కోడిగుడ్లు, చెప్పులతో సమాధానం చెబుతారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. సిఎం చంద్రబాబుకు చెడ్డపేరు వచ్చేలా టీడీపీలో ఎవరు ప్రయత్నం చేసినా నంద్యాల పార్లమెంట్ పరిధిలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి క్షమించరు అవినీతిరహిత పాలన చంద్రబాబుతోనే సాధ్యం జగన్ అవినీతి పాలనపై యుద్ధం చేసి గెలిచాం పేదలు, రైతులు, నిరుద్యోగ,



విద్యార్థులు, ఉద్యోగం, కార్మికులు, మహిళల బాగుకోసం సిఎం చంద్రబాబు పనిచేస్తారని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నందికొట్కూరు, పాణ్యం ప్రాంతాల్లో కొందరు వాలంటీర్లు, మధ్యాహ్నం భోజనం వంట, ఇతర ఉద్యోగం ఇప్పిస్తామని ఒక్కొక్కరి వద్ద లక్షల రూపాయలు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిని క్షమించేదిలేదని వారి పద్ధతి మార్చుకోవాలి బైరెడ్డి హెచ్చరించారు.

## నీటిముంపు బాధిత నిరుపేదలకు న్యాయం చేస్తా





- **నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్. శ్రీనివాసులు**

**నంద్యాల, జూన్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీశైలం ప్రాజెక్టు క్రింద సర్వం కోల్పోయి ఆ గ్రామాల్లోనే జీవనం సాగిస్తున్న నిరుపేదలకు న్యాయం చేస్తానని నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్. శ్రీనివాసులు హామీ ఇచ్చారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం, జానాలగూడెం, బలపాలతిప్ప గ్రామాల నిరుపేదలు, చెంచు గిరిజనులు నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్. శ్రీనివాసులును కలెక్టరేట్ లో కలిసి వినతి పత్రం అందించారు. నీటిముంపు భాదితుల సమస్యలు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించగా పోలీస్, ఇరిగేషన్, రెవిన్యూ, పంచాయతీ రాజ్ తదితర అధికారులతో త్వరలో సమావేశం జరిపి పూర్తి వివరాలు సేకరించి నీటిముంపు గ్రామాల్లోనే గ్రామాలను నమ్ముకొని స్థిర నివాసం ఉంటున్న వారికే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## పిడుగు పడి మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటాం

- **అంత్యక్రియలకు రూ 20 వేలు ఆర్థిక సహాయం**
- **ఎంపీ బస్తి పార్టీ నాగరాజు**



**తుగ్గలి, జూన్ 17 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలం పరిధిలోనే రామలింగయ్య పల్లె గ్రామాని కి చెందిన గొర్రెల కాపర్లు పై ఆదివారం రాత్రి పిడుగు పడడంతో మృతి చెందిన ఎరుకల కామేశ్వరి, ఎరుకల సుంకన్న ల కుటుంబాల కు అండగా ఉంటామని కర్నూల్ పార్లమెంటు సభ్యులు పంచలింగాల బస్తిపాటి నాగరాజు అన్నారు. సోమవారం ఉదయం ఆయన రామలింగయ్య పల్లె గ్రామానికి వచ్చి మృతి చెందిన వారి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి అంత్యక్రియలకు రూ 20 వేల సొంత డబ్బును మృతుల బంధువులకు అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయుల తో మాట్లాడుతూ పిడుగు పడి మృతి చెందిన కామేశ్వరి, సుంకన్న ల కు చెందిన 80 గొర్రెలు కనిపించకుండా పోవడం మరింత బాధాకరమని ఆయన ఆవేదన చెందారు .ఈ విషయంపై మృతుల కుటుంబాల కు ప్రభుత్వం తో మాట్లాడి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యులు నబి రసూల్, సర్పంచ్ సలహాదారుడు వెంకటపతి, టిడిపి నాయకులు బత్తిన కిరణ్ కుమార్, బత్తిన దేవేంద్ర, చంద్రన్న, హనుమంత్ రెడ్డి, మా భాష, షేక్షావలి సంజీవ చౌదరి, అక్బర్ బాషా, రాంపురం మల్లయ్య ,చంద్రన్న, మద్దిలేటి, ఎస్సై రామాంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, వీఆర్వోలు కృష్ణారెడ్డి, దేవరకొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## అనంతను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

**మంత్రిపయ్యావుల కేశవ్ హామీ**

**అనంతపురం,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

అనంతపురం జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు. తాను రాష్ట్రానికి మంత్రిని అయినా.. అనంతపురం జిల్లాకు కూలీనేనని తెలిపారు. తాగు, సాగునీటి కోసం జరిగిన పోరాటాల మధ్య తాను పెరిగానని చెప్పారు. జిల్లా ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనని అన్నారు. జిల్లా రైతాంగాన్ని ఆదుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు. జిల్లా ప్రజల నమ్మకానికి మించి పని చేస్తానని అన్నారు. ఆర్థిక మంత్రిగా అత్యంత బరువు బాధ్యతలు మోయాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వ ఖజానాకు సంబంధించి ఇంతవరకు లెక్కలు చూడలేదని అన్నారు. లెక్కలు చూస్తే అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో లెక్కలు చూడాల్సిన అవసరముందని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేయాలి.. అభివృద్ధి పరుగులు పెట్టించాలని కోరారు. ఇదే ఆశయంతో మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కారును ఢీకొన్న పెద్దపులి



- దెబ్బతిన్న కారు..అటవీ అధికారుల ఆరా

**నెల్లూరు,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

నెల్లూరు జిల్లాలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. వేగంగా ప్రయాణిస్తున్న కారును పెద్దపులి ఒక్కసారిగా ఢీకొట్టింది. ఊహించని ఈ పరిణామంతో అందులోని ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ఘటన శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా మర్రిపాడు మండలం కదిరినాయుడు పల్లె సమీపంలో నెల్లూరు-ముంబయి హైవేపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బద్వేలుకు చెందిన ఐదుగురు కారులో నెల్లూరు వెళ్తున్నారు. కదిరినాయుడుపల్లె అటవీ ప్రాంతంలో పెద్దపులి రోడ్డు దాటే క్రమంలో ఒక్కసారిగా కారును ఢీకొట్టింది. వేగంగా వస్తుండటంతో పులిని కారు కొంతదూరం ఈడ్చుకెళ్లింది. అనంతరం డ్రైవర్ శ్రీనివాసులు అప్రమత్తమై బ్రేక్ వేశాడు. కారు ఈడ్చుకెళ్లడంతో పెద్దపులి కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదం తర్వాత సమీపంలోని అటవీ ప్రాంతంలోకి పారిపోయింది. ఊహించని ఈ ఘటనతో కారులోని ఐదుగురూ తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రస్తుతం వారంతా సురక్షితంగా ఉన్నారు. ఈ ప్రమాదంతో కారు ముందుభాగం ధ్వంసమైంది. సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. అటవీ ప్రాంతంలోకి వెళ్లి కూంబింగ్ చేయనున్నట్లు తెలిపారు. పెద్దపులి సంచారంతో మర్రిపాడు మండలంలోని అటవీప్రాంత గ్రామాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి.

# పోలవరంను సందర్శించిన సిఎం చంద్రబాబు

- పనుల తీరు పరిశీలన...అధికారులతో చర్చలు

**పోలవరం,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

చెప్పిన విధంగానే సిఎం చంద్రబాబు పోలవరం చేరుకున్నారు. ప్రతి సోమవారం ప్రాజెక్టు పనులు పరిశీలిస్తాననన బాబు తొలి సోమవారం పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు సందర్శించారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయల్దేరి ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. పోలవరం ప్రాజెక్టు వద్దకు వస్తూ హెలికాప్టర్ నుంచి స్పిల్‌వే సహా వివిధ ప్రాంతాలను ఆయన వీక్షించారు. ప్రాజెక్టు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథితో పాటు ఎమ్మెల్యేలు, తెదేపా ముఖ్య నేతలు ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం ప్రాజెక్టు వద్దకు చేరుకుని అధికారులతో మాట్లాడారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతిపై జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వారితో కలిసి బస్సులో ప్రాజెక్టు పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. గతంలో ఎడమగట్టు వద్ద కుంగిన గైడ్‌బండ్ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. 22, 23 గేట్ల నుంచి ప్రాజెక్టు పరిసరాలను చూశారు. పరిశీలన అనంతరం మధ్యాహ్నం 2 గంటల తర్వాత అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. 3 గంటల తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించనున్నారు. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి పర్యటన ఇదే. 2014-19 మధ్య సోమవారాన్ని పోలవారంగా పిలుస్తూ క్రమం తప్పకుండా ప్రాజెక్టును చంద్రబాబు సందర్శించి పనుల పురోగతిని పర్యవేక్షించారు. అదే తరహాలో ఇప్పుడూ సోమవారం రోజునే ప్రాజెక్టు సందర్శనను మొదలుపెట్టారు.

# ఆరోగ్యశాఖలో అవకతవకలపై విచారణ

**తిరుపతి,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. వైద్యారోగ్య శాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో నాడు-నేడు, ఆరోగ్యశ్రీలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య కళాశాలల ఏర్పాటులో అప్పటి ప్రభుత్వం నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. 'గత ప్రభుత్వంలో జరిగిన తప్పులన్నీ సరి చేస్తాం. వైద్యంలో రాష్ట్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించి చికిత్స, నివారణకు చర్యలు తీసుకుంటాం. వైద్యారోగ్య శాఖ సిబ్బంది సంక్షేమ, ఆసుపత్రుల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం. ఎయిమ్స్ తరహాలో ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యానికి చర్యలు తీసుకుంటాం' అని సత్యకుమార్ తెలిపారు. రుయా ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ.. ఆరోగ్యశాఖను అనారోగ్య శాఖగా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆరోగ్యశ్రీలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వైద్య, ఆరోగ్య శాఖలో అవినీతికి పాల్పడ్డ ఏ ఒక్కరిని వదిలిపెట్టబోమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అవసరమైన సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల ప్రక్షాళన దిశగా ముందుకెళుతున్నామని సత్యకుమార్ తెలిపారు. రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదన్నారు. వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఖచ్చితంగా చర్యలు ఉంటాయని సత్యకుమార్ అన్నారు. రుయా ఆసుపత్రిలో ఎక్స్ రే మిషన్లు పాతవేనన్నారు. ఓపి కోసం గంటల తరబడి రోగులు వేచి చూడాల్సి వస్తోందన్నారు. రిషికొండలో జగన్ ఇచ్చిన హంగూ, ఆర్భాటం చూసి ఆశ్చర్యమేసిందని తెలిపారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నాడు.

# రాజ్ మహల్ ప్యాలెస్ తరహా నిర్మాణం

- రుషికొండలో ఇంటిని చూపించిన గంటా

**విశాఖపట్టణం, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్)**

రుషికొండపై అత్యంత రహస్యంగా నిబంధనలకు విరుద్ధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజ భవనాన్ని తలపించే నిర్మాణాన్ని చేపట్టారని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.అత్యంత రహస్యంగా రూ.500 కోట్లు వెచ్చించి రాజమహల్ తరహాలో భవనాన్ని జగన్మోహన్ రెడ్డి నిర్మించారన్నారు. ఈ భవన నిర్మాణానికి సంబంధించిన మొత్తం సైటు 61 ఎకరాలు కాగా, 9.8 ఎకరాల్లో భవనాన్ని రూ.500 కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించారన్నారు.ఏడు బ్లాకుల్లో సాగిన నిర్మాణాలకు ఒక్కో పేరు పెట్టారని గంటా వెల్లడించారు. పూర్వీకులు కాలంలో, సద్దాం హుస్సేన్, గాలి జనార్ధన్ రెడ్డి వంటి వారు నిర్మించుకున్న తరహాలో జగన్మోహన్ రెడ్డి ఈ భవన నిర్మాణాలను చేపట్టారని, దీన్ని హోటల్ గా వినియోగించుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారని గంటా శ్రీనివాసరావు ఆరోపించారు. ఈ భవనాన్ని ఎలా వినియోగించుకోవాలన్న దానిపై సీఎం చంద్రబాబుతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. హోటల్ మాదిరిగా వినియోగించుకునేందుకు అవకాశం లేకుండా భవన నిర్మాణం చేపట్టారని, రివ్యూలు, సమీక్షలు నిర్వహించేందుకు అనుగుణంగా ఈ భవన నిర్మాణం ఉందన్నారు. ఒక్కో హాల్ ను అత్యంత విశాలంగా నిర్మించారన్న గంటా.. అత్యంత వివాదాస్పదంగా, అత్యంత రహస్యంగా నిర్మాణం ఎందుకు చేశారో అని ప్రశ్నించారు.ఎంతో ఇష్టపడి నిర్మించుకున్న భవనంలోకి అడుగు కూడా పెట్టకుండా జగన్మోహన్ రెడ్డి దిగిపోవాల్సి వచ్చిందని ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. తాను ఒకటి తలిస్తే దైవం ఒకటి తలచింది అన్నట్టుగా.. జగన్మోహన్ రెడ్డి అత్యంత దారుణమైన పరాభవాన్ని మూటగట్టుకుని తన కలల సౌధంలోకి అడుగుపెట్టకుండానే వెళ్ళిపోవాల్సి వచ్చిందని విమర్శించారు. 2019 ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన యువకుడు ప్రజా తీర్పును అపహాస్యం చేస్తూ పాలన సాగించడం వల్లే 2024 ఎన్నికల్లో ఘోరమైన ఓటమిని చవి చూడాల్సి వచ్చిందన్నారు. జగన్మోహన్ రెడ్డి నిరంకుశమైన విధానాలు, పాలనలో అడ్డగోలు నిర్ణయాల వల్ల రాజధానిగా చేస్తామన్న విశాఖ ప్రాంతంలో కూడా ఆ పార్టీ నాయకులు ఘోరమైన ఓటమిని చవిచూసారన్నారు. దీని ద్వారా ఇక్కడి ప్రజలు విశాఖ రాజధాని వద్దన్న సంకేతాలను జగన్మోహన్ రెడ్డికి ఇచ్చారని, ఈ విషయాన్ని ఇప్పటికైనా ఆయన గుర్తించాలని సూచించారు. ఓటమికి గల కారణాలను సమీక్షించకుండా.. ప్రజలపై నిందలు వేసేలా మాట్లాడుతున్న ఆయన తీరు చూస్తుంటే జగన్మోహన్ రెడ్డిలో ఇంకా మార్పు వచ్చినట్లు కనిపించడం లేదన్నారు. వైసిపి మునిగిపోతున్న పడవ అని తాను ఎప్పుడో చెప్పానని, తాజా ఎన్నికల్లో అది నిరూపితమైందన్నారు. ఋషికొండపై హరిత రిసార్ట్స్ ఉండేవని, వీటి ద్వారా ఏడాదికి ఎనిమిది కోట్లకుపైగా ఆదాయం వచ్చేదని గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ నిర్మాణాలను కూలదోసి, రుషికొండపై ఉన్న పచ్చదనాన్ని నాశనం చేసి నిబంధనలకు విరుద్ధంగా ఈ భవనాన్ని నిర్మించారని గంటా శ్రీనివాసరావు విమర్శించారు. ఈ నిర్మాణానికి సంబంధించి చెప్పిన విషయాలు కూడా అబద్ధాలుగా నిరూపితమయ్యాయని, తొలుత స్టార్ హోటల్ అని, ఆ తరువాత ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ అని, ఆ తర్వాత టూరిజం ప్రాజెక్టుగా చెప్పారని విమర్శించారు. నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేట్లను కూడా గోప్యంగా ఉంచారని ఆరోపించారు. ప్రజా వేదికను కూల్చినప్పుడు జగన్ మోహన్ రెడ్డి అక్రమ కట్టడం అని పేర్కొన్నారని, రుషికొండపై నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఈ కట్టడాన్ని ఏమంటారో కూడా ఆయన చెప్పాలని గంటా ప్రశ్నించారు. ఈ నిర్మాణంపై పలువురు టిడిపి నాయకులు కోర్టుకు వెళితే కోర్టును కూడా బురిడీ కొట్టించేలా వ్యవహరించారని విమర్శించారు. అత్యంత ఇష్టంతో కట్టుకున్న ఈ భవనాన్ని కనీసం చూడడానికి కూడా జగన్మోహన్ రెడ్డి రాలేని పరిస్థితి ఏర్పడిందని, ఆఖరికి టూరిజం మినిస్టర్ వచ్చి మూడో కంటికి తెలియకుండా ప్రారంభోత్సవం చేసి వెళ్లిపోయారని గంటా శ్రీనివాసరావు ఆరోపించారు. మూరు?డు రాజు కన్నా బలవంతుడని, అటువంటి మూరు?డు రాజు అయితే ఎలా ఉంటుందో జగన్మోహన్ రెడ్డి పాలన చూస్తే అర్థమవుతుందని గంటా శ్రీనివాసరావు విమర్శించారు. లాజిక్, పద్ధతి లేని పాలన చేసిన జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలోనే పతనాన్ని చూశారన్నారు. రాజధాని నిర్మాణం నిలిపేయడం, పోలవరం ముందుకు తీసుకెళ్లకపోవడం, ఈ తరహా అడ్డగోలు నిర్మాణాలతో జగన్మోహన్ రెడ్డి ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పాలన సాగించారని స్పష్టం చేశారు.



# జూలై నుంచి ఫ్రీ బస్సు



**కడప, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్)**

ఏపీలో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా.. చంద్రబాబు ఆర్టీసీ పల్లె వెలుగుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు వచ్చే నెల నుంచి అమలు చేయడానికి కసరత్తు ప్రారంభించారు ఏపీ అధికారులు. ఈ పథకంతో ఎంత భారం పడుతుంది? ఆర్టీసీ సర్వీసులపై చూపే ప్రభావం ఎంత? వంటి అంశాలపై అధికారులు దృష్టి పెట్టారు. మార్గదర్శకాలు రూపొందించే పనిలో పడ్డారు. ఇప్పటికే రవాణా శాఖ మంత్రి దీనిపై స్పష్టమైన ప్రకటన కూడా చేశారుసీఎంగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు.. తరువాత రోజు బాధ్యతలు స్వీకరించారు. కీలకమైన ఐదు ఫైళ్లపై సంతకాలు చేశారు. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన ఫైల్ పై తొలి సంతకం చేశారు. పింఛన్ మొత్తాన్ని 4వేల రూపాయలకు పెంచుతూ.. రెండో ఫైల్ పై సంతకం చేశారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు అంశానికి సంబంధించి మూడో ఫైల్ పై సంతకం చేశారు. అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ, నైపుణ్య గణన వంటి ఫైళ్లపై మిగతా సంతకాలు పూర్తి చేశారు. దీంతో మరో హామీ ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం పథకం పై చర్చ ప్రారంభమైంది? అసలు ఈ పథకాన్ని ప్రారంభిస్తారా? లేదా? అన్న అనుమానం నెలకొంది. ఇప్పటికే ప్రభుత్వ %=ుజ% బస్సులో రోజూ ఎంతమంది మహిళలు ప్రయాణిస్తున్నారు? వీరికి ఉచిత ప్రయాణ పథకం అమలు చేస్తే గవర్నమెంట్‌పై ఎంత భారం పడుతుంది? అనే విషయాలపై%ఔ% అధికారులు రిపోర్ట్ రెడీ చేసినట్లు సమాచారం. అలాగే, తెలంగాణలో ఈ స్కీమ్ అమలు చేసిన మొదట్లో ఆటో డ్రైవర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. చాలా ప్రాంతాల్లో నిరసనలు కూడా తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా తమ జీవనోపాధి దెబ్బతిందని ఆందోళనలు చేపట్టారు. దీంతో వారికీ ఇబ్బందులు లేకుండా ఉండేలా ఈ స్కీమ్ అమలు చేసేలా చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ కసరత్తు జరుగుతోంది.కర్ణాటకలో ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రకటించింది. అక్కడి మహిళలకు ఆకర్షించింది ఈ పథకం. అందుకే కాంగ్రెస్ పార్టీ అక్కడ అధికారంలోకి రాగలిగింది. తరువాత తెలంగాణ ఎన్నికలు జరగడంతో ఇదే పథకాన్ని కాంగ్రెస్ పార్టీ మరోసారి ఫాలో అయ్యింది. అక్కడ కూడా రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే ఆ రెండు రాష్ట్రాల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి చిన్న చిన్న ఇబ్బందులు ఎదురయ్యాయి. నాన్ స్టాప్, సూపర్ లగ్జరీ తప్పించి మిగతా సర్వీసులకు ఉచిత ప్రయాణం వర్తింపజేయడంతో ఆ రెండు రాష్ట్రాల్లో ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. అయితే ఏపీలో మాత్రం చంద్రబాబు తెలివిగా.. ఈ ఉచిత ప్రయాణాన్ని పల్లె వెలుగు బస్సులకే పరిమితం చేశారు. అందుకే ఇప్పుడు పల్లె వెలుగుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి మార్గదర్శకాలు తయారు చేసే పనిలో పడింది చంద్రబాబు ప్రభుత్వం. వీలైనంతవరకు జూలై నుంచి ఈ పథకం ప్రారంభించాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.


# అశోక, యనమలకు గవర్నర్ పోస్టులు

**రాజమండ్రి, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్) :**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారి మంత్రివర్గంలో రెండు పేర్లు తప్పనిసరి. ఎన్టీఆర్, చంద్రబాబు మంత్రి వర్గాల్లో వారికి తప్పకుండా చోటు దక్కాల్సిందే. కానీ మొదటిసారి ఆ ఇద్దరి పేర్లు లేవు. వారే సీనియర్ నేతలు అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు. వారి వారసులు అసెంబ్లీలో అడుగుపెట్టడంతో.. వారి సేవలను చంద్రబాబు ఎలా వినియోగించుకుంటారు అన్నది హాట్ టాపిక్ గా మారింది. అయితే వారికి కీలకమైన గవర్నర్ పోస్టులు కేటాయిస్తారని ప్రచారం ప్రారంభం అయ్యింది. ఈ ఎన్నికల్లో విజయనగరం నుంచి అశోక్ కుమార్తె అదితి గజపతిరాజు పోటీ చేసి గెలిచారు. తుని నుంచి రామకృష్ణుడు కుమార్తె దివ్య పోటీ చేసి గెలుపొందారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఈ ఇద్దరు సీనియర్ నాయకులు కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. అశోక్ గజపతిరాజు 2014లో విజయనగరం ఎంపీగా గెలిచారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఆయనకు కీలకమైన పౌర విమానయాన శాఖ దక్కింది. ఆ ఒక్కసారి తప్పి.. అన్నిసార్లు అశోక్ చంద్రబాబు మంత్రివర్గంలో కొనసాగారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో సైతం ఆయనకు టాప్ ప్రయారిటీ ఇచ్చారు. యనమల రామకృష్ణుడు సైతం దాదాపు అన్ని క్యాబినెట్లలో చోటు దక్కింది. ఒక్కసారి మాత్రం శాసనసభ స్పీకర్ గా వ్యవహరించారు. 2014 ఎన్నికల్లో యనమల రామకృష్ణుడు ఎమ్మెల్సీగా ఉండేవారు. అక్కడ నుంచి క్యాబినెట్ లోకి తీసుకున్నారు చంద్రబాబు. ఆర్థిక వ్యవహారాలు చూడడంలో రామకృష్ణుడు దిట్ట. ఇప్పుడు తాజా మంత్రివర్గంలో రామ కృష్ణుడిని తీసుకోలేదు. ఆర్థిక శాఖ మంత్రిగా పయ్యావుల కేశవ్ కు బాధ్యతలు అప్పగించారు.అయితే ఈ ఇద్దరి సేవలను చంద్రబాబు మరో విధంగా వినియోగించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్ డి ఏ లో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. రెండో అతిపెద్ద పార్టీ కూడా. అందుకే కేంద్రం సైతం టిడిపికి మంచి ప్రాధాన్యం ఇస్తుంది. ఇప్పటికే కేంద్ర క్యాబినెట్లో కీలకమైన పౌర విమానయాన శాఖను రామ్మోహన్ నాయుడుకు అప్పగించింది. పెమ్మసాని చంద్రశేఖర్ సహాయ మంత్రి పదవి పొందారు. ఇప్పుడు పలు రాష్ట్రాలకు గవర్నర్ పోస్టులు ఖాళీ అవుతున్నాయి. ఈ తరుణంలో అశోక్ గజపతిరాజుతో పాటు యనమల రామకృష్ణుడి పేర్లను గవర్నర్ పోస్టులకు పరిశీలిస్తున్నట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పేర్లు అడిగిందని.. చంద్రబాబు సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. మొత్తానికైతే వరుస పదవులను దక్కించుకోవడంతో టీడీపీ మంచి దూకుడు మీద ఉంది.

# కష్టపడిన వారికి నామినేటెడ్ పోస్టులు

**విజయవాడ, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్)**



నామినేటెడ్ పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని, పార్టీ కోసం కష్టపడిన వారికి ఈ పోస్టుల్లో అవకాశాలు కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారుపార్టీ కోసం కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. కింది స్థాయి నుంచి ఎవరు ఎక్కడ పార్టీ కోసం పని చేశారో వారికే పదవులు దక్కేలా అధ్యయనం ప్రారంభించామన్నారు. నేతలు, కార్యకర్తలు సాధికారిత సాధిస్తే పార్టీ పునాదులు బలంగా ఉంటాయన్నారు. అన్న క్యాంటీన్లు ఎక్కడెక్కడ మూతపడ్డాయో వాటిని వంద రోజుల్లోనే తెరిపిస్తామని స్పష్టం చేశారు. కూటమి విజయం వెనుక కార్యకర్తలు, నాయకులు కష్టం, కృషి ఎంతో ఉందన్నారు. 20 ఏళ్లలో గెలవని సీట్లు కూడా ఈ ఎన్నికల్లో గెలిచామన్న చంద్రబాబు.. ఈ విజయాన్ని కార్యకర్తలకు అంకితమిస్తున్నట్టు పేర్కొన్నారు. కూటమి విజయం సాధారణమైనది కాదని, గాలివాటంగా వచ్చిన గెలుపు కాదన్నారు. కూటమికి 93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్‌షేర్‌తో విజయాన్ని అందించారన్నారు. ఉమ్మడి ఎనిమిది జిల్లాల్లో కూటమి క్లీన్‌స్వీప్ చేసిందని, ఈ విజయం వెనుక నేతలు, కార్యకర్తలు నిలబడిన తీరు, ఐదేళ్లు పడిన కష్టం ఉందన్నారు.గాజువాక, భీమిలి, మంగళగిరిలో 90 వేలకుపైగా మెజారిటీలు వచ్చాయని, పెందుర్తి, నెల్లూరు సిటీ, తణుకు, కాకినాడ రూరల్, రాజమండ్రి సిటీ, విశాఖపట్నం ఈస్ట్, పిఠాపురం నియోజకవర్గాల్లో 70 వేలకుపైగా మెజారిటీ వచ్చిందన్నారు. కూటమి విజయంలో మూడు పార్టీలు పాత్ర కీలకంగా పని చేసిందన్న చంద్రబాబు.. ఈ ఘన విజయానికి కారణమైన కార్యకర్తలు రుణం తప్పకుండా తీర్చుకుంటానన్నారు. ఐదేళ్లపాటు కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారని, అధికారం ఉందని కక్ష సాధింపులు, ప్రజావ్యతిరేక పనులు చేయవద్దని సూచించారు. ఎమ్మెల్యేలు, నేతలు కింది స్థాయి కార్యకర్తలను విస్మరించవద్దని సూచించారు. బాధ్యతగా, చిత్తశుద్ధితో పని చేసే ప్రజలు మళ్లీ ఆదరిస్తారన్న చంద్రబాబు.. ఆ దిశగా పని చేయాలని సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు దిశగా అడుగులు వేస్తున్నామన్న చంద్రబాబు.. సూపర్-6, ప్రజాగళం మేనిఫెస్టో ప్రకటించామని, వీటిని అమలు చేస్తామన్నారు. 2047 నాటికి దేశం ఉన్నత స్థాయిలో ఉండాలని, అందులో తెలుగువాళ్లు నెంబర్-1 ఉండాలని ఆకాంక్షించారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఇబ్బందులను పరిష్కరిస్తేనే వారిలో మనోబలం పెరుగుతుందని, గతంలో కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి సాయం అందించామని, ఇక ముందు కూడా ఆదుకుంటామన్నారు. ప్రజాపాలనకు శ్రీకారం చుట్టామని, పాజిటివ్ గవర్నెన్స్‌ను తీసుకురానున్నట్టు తెలిపారు. పవన్ కల్యాణ్ కూడా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు ప్రయత్నం చేశారని, అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దామన్నారు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే కృషి చేయాలని సూచించారు. ఇదే ఫలితాలు 2029లో వస్తాయని జోస్యం చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు తీసుకెళతామన్నారు. ఈ నిర్మాణానికి సంబంధించిన కాంట్రాక్ట్ ను కూడా వైసీపీ నాయకులకి అప్పగించారని భవన నిర్మాణానికి సంబంధించిన లెవలింగ్ పనులకు రూ.95 కోట్లు ఖర్చుపెట్టారని, ల్యాండ్ స్కేపింగ్ కు రూ.21 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. అలాగే, గతంలో ఉన్న రిసార్ట్ కు ఏడాదికి ఎనిమిది కోట్ల రూపాయలు ఆదాయం వచ్చేదని దాన్ని కూడా కోల్పోయేలా చేశారన్నారు.15 నెలల్లో పూర్తయ్యేలా రూ.91 కోట్లతో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం చేపడుతున్నామని పనులు ప్రారంభించారని, ఎవరికీ చెప్పకుండా 20 అడుగుల బార్ కేడ్లు పెట్టి మరీ భారీ నిర్మాణాలు చేపట్టారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వంటి వారు కూడా చూడకుండా చేశారని గంట ఆరోపించారు. ఈ నిర్మాణంపై కొందరు హైకోర్టుకు వెళ్ళగా నిపుణులు కమిటీని హైకోర్టు వేసిందని, అనేక చోట్ల వైలేషన్స్ ఉన్నట్లు కమిటీ తేల్చిందన్నారు. అయినా, కమిటీ సిఫార్సులను ఏమాత్రం లెక్క చేయకుండా నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. ఈ భవనాన్ని ఎలా వినియోగించుకోవాలి అన్నదానిపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారని, ఆయనను తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. భవనం అంతా మీడియా ప్రతినిధులను తీసుకువెళ్లి మరి గంటా శ్రీనివాసరావు చూపించారు

# జూబ్లీహిల్స్‌లో బీన్జ్ రెస్టారెంట్‌ను గ్రాండ్‌గా ప్రారంభించిన తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ

విభిన్న రుచులు కోరుకునే భాగ్య నగర వాసుల కోసం మరో కొత్త రెస్టారెంట్ అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని రోడ్డు నెంబర్ 44 లో నూతనంగా ఏర్పాటు చేసిన బీన్జ్ రెస్టారెంట్ ను తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మంత్రి శ్రీ అనగాని సత్య ప్రసాద్, టాలీవుడ్ హీరో శర్వానంద్, పలువురు ప్రముఖులు హాజరైయ్యారు.తెలుగు వంటకాల రుచులతో పాటు కాంటినెంటల్ ఫూడ్ అందించేందుకు సరికొత్త థీమ్ తో ఈ రెస్టారెంట్ అందుబాటులోకి తీసుకువచ్చామని నిర్వాహకులు శర్వానంద్ సోదరుడు అర్జున్ మైనేని తెలిపారు. ఎండిలుగా ఉన్న డి. వంశికృష్ణంరాజు, ప్రశాంత్ రెడ్డిలు అతిధులను స్వాగతించారు. హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. 2008 నుంచి బిన్జ్ పేరుతో తన సోదరుడు అధిధ్యరంగంలో సేవలని అందిస్తున్నారని...ఈ రెస్టారెంట్ లో ఎన్నో మెమోరిస్ ఉన్నాయని... ఎప్పుడు ఫ్రెండ్స్ తో కలిసి టైమ్ స్పెండ్ చేసేవాళ్ళమని... రామ్ చరణ్, అఖిల్ తో కలిసి ఉండే రోజులను గుర్తు చేసుకున్నారు శర్వానంద్.

వైసీపీకి పునర్విభజన...

# టెన్షన్

**తిరుపతి, జూన్ 17,(పీపుల్స్ మోటివేషన్):**


ఈ ఎన్నికల్లో వైసీపీకి దారుణ పరాజయం తప్పలేదు. మున్ముందు ఆ పార్టీ ఎన్నో సంక్షోభాలను అధిగమించాల్సి ఉంటుంది. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాల వైసిపి పాల నను టిడిపి కూటమి సర్కార్ పునః సమీక్షించే అవకాశం ఉంది. ప్రతి నిర్ణయంలో లోపాలు వెతికే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా మద్యం వంటి భారీ కుంభకోణంలో జగన్ తో పాటు కీలక నేతల పాత్రను టిడిపి సర్కార్ బయట పెట్టే అవకాశం ఉంది. మద్యం తయారీ, సరఫరా, అమ్మకాలు వంటి అంశాల్లో భారీ లోపాలు ఉన్నాయి. అయితే ఒక్క కేసులతోనే కాదు.. వైసిపి నిర్వీర్యమయ్యే ఏ చిన్న అవకాశాన్ని చంద్రబాబు విడిచిపెట్టారు. అది జగన్ కు కూడా తెలుసు. కేంద్ర ప్రభుత్వ సహకారం సంపూర్ణంగా లభించనుండడంతో చంద్రబాబు తన బుర్రకు పదును పెడతారు. అయితే అన్నింటికీ మించి నియోజకవర్గాల పునర్విభజన వైసీపీ నేతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.చివరిసారిగా 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. 2006లో ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. అప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ గవర్నమెంట్ పాలన సాగిస్తోంది. ఆ సమయంలోనే టిడిపి కీలక నేతల నియోజకవర్గాల రిజర్వేషన్లు పూర్తిగా మారిపోయాయి. తెలుగుదేశం పార్టీకి గట్టిపట్టున్న నియోజకవర్గాల్లో చీలిక తెచ్చి విడగొట్టారు. టిడిపికి బలం లేకుండా చేయడంలో సక్సెస్ అయ్యారు. ఇప్పుడు కూడా చంద్రబాబు అదే చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎందుకంటే ఆయన చంద్రబాబు కనుక. గత ఐదు సంవత్సరాలుగా ఆయనను వైసీపీ సర్కార్ ఎంతలా వేటాడిందో తెలుసు. అందుకే ఈ చిన్న అవకాశాన్ని సైతం ఆయన విడిచిపెట్టరు. ఇది ముమ్మాటికీ నిజం.ఎప్పటికప్పుడు మారిన జనాభా లెక్కల ప్రకారం.. లోక్సభ నియోజకవర్గాల సరిహద్దులను పునర్విభజించేందుకు పునర్విభజన కమిషన్లు ఏర్పడ్డాయి. ఈ ప్రక్రియలో భాగంగా ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలను సైతం ఎప్పటికప్పుడు రొటేట్ చేస్తుంటారు. దీనినే ఆసరాగా తీసుకొని.. రాజకీయ ప్రత్యర్థులను పలుచన చేసేందుకు.. వారి నియోజకవర్గాలను బలహీనం చేసేందుకు అధికార పక్షం తప్పకుండా ప్రయత్నాలు చేస్తుంది. ఈ లెక్కన వైసీపీ నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న కీలక నియోజకవర్గాలు ఎస్సీలకు రిజర్వు చేస్తారన్న అనుమానాలు చాలా రకాలుగా ఉత్పన్నమవుతున్నాయి. చివరిగా జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గాన్ని ఎస్సీలకు రిజర్వ్ చేసిన ఆశ్చర్య పడాల్సిన పని లేదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఒకే నియోజకవర్గంలో శాశ్వతంగా ఎస్సీ లేక ఎస్టీ రిజర్వు అవ్వకుండా ఉండేందుకు రొటేషన్ పద్ధతిలో రిజర్వ్డ్ నియోజకవర్గాలను మారుస్తూ ఉంటారు.ఈ పునర్విభజన కమిషన్ ను రాష్ట్రపతి ఏర్పాటు చేస్తారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిలు ఇందులో సభ్యులుగా ఉంటారు. కమిషన్ తీసుకునే నిర్ణయాలను సవాల్ చేసే వీలు ఉండదు కూడా. 2009లో నియోజకవర్గాల పునర్విభజన పై తెలుగుదేశం పార్టీ అభ్యంతరాలు తెలిపింది. మొత్తం అప్పటి అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు ఆరోపణలు చేసింది. టిడిపిని దెబ్బతీసే విధంగా నియోజకవర్గాల పునర్విభజన ఉందని చెప్పుకొచ్చింది. అయితే ఒక్క తెలుగుదేశం పార్టీకాదు దేశవ్యాప్తంగా శివసేన, సమాజ్ వాది వంటి పార్టీలు పునర్విభజనపై అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. అయినా అప్పట్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. ఇప్పుడు కూడా వైసిపి పై పునర్విభజన ప్రక్రియ ప్రభావం చూపే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.మరీ ముఖ్యంగా పులివెందుల ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంగా మారిపోతుందన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఈ ఎన్నికల్లో జగన్ అధికారంలోకి వచ్చి ఉంటే తప్పకుండా కుప్పం నియోజకవర్గాన్ని ఎస్సీ రిజర్వుడ్ గా మార్చి ఉండేవారని టిడిపి సానుభూతిపరులు అభిప్రాయపడుతున్నారు. అందుకే చంద్రబాబు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచిస్తున్నారు. పునర్విభజనతో 175 నియోజకవర్గాలు ఉన్న ఏపీ.. మరో 50 నియోజకవర్గాలను పెంచుకొని 225 కు చేరుకోనుంది. 119నుంచి తెలంగాణ అసెంబ్లీ సీట్ల సంఖ్య 153 కు చేరుకోనుంది.

## 14 రిషి సునాక్‌కు ఎదురుగాలి

**లండన్, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్) :**

బ్రిటన్‌లో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు జరిగేందకు వీలుగా ప్రధాని రిషి సునక్ ప్రభుత్వాన్ని రద్దు చేశారు. దీంతో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఒపీనియన్ పోల్స్ వెలువడుతున్నాయి. ఇందులో ప్రస్తుత ప్రధాని రిషి సునక్‌కు ఘోర పరాభవం తప్పదని అంచనా వేస్తున్నాయి. జూలై 4న జరుగనున్న ఈ ఎన్నికల్లో రిషి సునక్ నేతృత్వంలోని అధికార కన్జ ర్వేటివ్ పార్టీ ఈసారి తుడిచిపెట్టుకుపోతుందని మూడు సర్వే సంస్థలు వెల్లడించాయి.తాజా సర్వేలో కైర్ స్టార్మర్స్ లేబర్ పార్టీకి 46 శాతం మద్దతు లభించగా కన్జర్వేటివ్ పార్టీకి 21 శాతం మాత్రమే మద్దతు లభించింది. జూన్ 12 నుంచి 14వ తేదీ మధ్య ఈ సర్వేను మార్కెట్ రీసెర్చ్ కంపెనీ సావంత సండే టెలిగ్రాఫ్ కోసం నిర్వహించింది. కొంతమేరకు ఎన్నికల ప్రచారం ముగిసిన తరుణంలో ఈ సర్వే ఫలితాలు వెలువడ్డాయి. త్వరలో కజ్జర్వేటివ్, లేబర్ పార్టీలు రెండూ తమ మేనిఫెస్టోలతో ప్రజల ముందుకు వెళ్లనున్నాయి.ఇదిలా ఉండగా మే 22న రిషి ప్రభుత్వాన్ని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్తున్నట్లు ప్రకటించారు. రాబోయే బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ విజయానికి దూరమవుతందని తాము నిర్వహించిన సర్వేలు చెబుతున్నాయని సావంత పొలిటికల్ రీసెర్చ్ డైరెక్టర్ క్రిస్ హాప్‌కిన్స్ తెలిపారు. ఈ సర్వేలో 650 మంది సభ్యుల హౌస్ ఆఫ్ కామన్స్‌లో కన్జర్వేటివ్ పార్టీ కేవలం 72 సీట్లకు పరిమితమవుతుందనే అంచనాలు వెలువడ్డాయి. ఇది 200 ఏళ్ల బ్రిటన్ చరిత్రలో అతి స్వల్పం. లేబర్ పార్టీకి 456 సీట్లు వస్తాయని సర్వే తెలిపింది.ఇక బెస్ట్ ఫర్ బ్రిటన్ సర్వేలో ప్రధాని సునాక్ తన సీటును సైతం కాపాడుకోలేరని పేర్కొంది. బెస్ట్ ఫర్ బ్రిటన్ 15,029 మంది నుంచి అభిప్రాయం సేకరించింది. దీని ఆధారంగా రూపొందించిన నివేదికలో ప్రతిపక్ష లేబర్ పార్టీ 45 శాతం ఓట్లతో అగ్రస్థానంలో ఉంది. ఈ పార్టీకి 468 సీట్లు వస్తాయని వెల్లడించింది.

## కోడెలను వేధించిన కర్మఫలం జగన్ రెడ్డిని వెంటాడుతోంది



**అమరావతి :** కోట్ల రూపాయల ఫర్నిచర్‌ను మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఇంట్లో పెట్టుకోవడం పెద్ద ఎత్తున విమర్శలకు దారి తీస్తోంది. విపక్ష నేతలు దీనిపై విరుచుకు పడుతున్నారు. ఇంట్లో మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్‌ను వేధించిన కర్మఫలం మాజీ సీఎం జగన్ రెడ్డిని వెంటాడుతోందని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కోట్ల రూపాయల ఫర్నిచర్ ఇంట్లో పెట్టుకోవడం దారుణమన్నారు. ఒప్పుకుంటే తప్పు ఒప్పవుతుందా? అని దేవినేని ఉమ ప్రశ్నించారు.దొరికిపోయాక ఫర్నిచర్ ఇస్తాం.. రేటు కడతాం.. అంటే నాడు ఒప్పుకోని చట్టం నేడు ఎలా ఒప్పుకుంటుందని నిలదీశారు. ఫర్నిచర్ కు కక్కుర్తి పడ్డ వాళ్ళు గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఏ విధంగా లూటీ చేశారో అర్థమవుతుందని దేవినేని ఉమ అన్నారు. తనపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. నవ్వుతారని కూడా లేకుండా జగన్ చేసిన ఈ పనిని దొంగతనం అంటారా? దోపిడీ అంటారా? చేతివాటం అంటారా? అనేది నాటి మంత్రివర్గ సభ్యులే చెప్పాలని దేవినేని ఉమ డిమాండ్ చేశారు..

# భాగ్య నగరంపై అమరావతి ఎఫెక్ట్

**విజయవాడ, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్)**

ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వస్తూ వస్తూ అమరావతికి ఊపిరిలు ఊదింది. ఫలితాలు వచ్చిన మరుక్షణం నుంచి అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. గత ఐదు సంవత్సరాలుగా పేరుకుపోయిన ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగించారు. మొత్తం విద్యుత్ కాంతులతో అమరావతిని మెరిపించారు.అమరావతి ఊపిరి పీల్చుకో మీ బాబు వచ్చాడు అంటూ సంకేతాలు పంపించారు. దీంతో అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన వేలాది మంది రైతులతో పాటు గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన వారిలో కొత్త ఆశలు ప్రారంభమయ్యాయి. పూర్తిగా ఆశలు వదులుకొని.. హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారంతా ఇప్పుడు అమరావతి వైపు చూడడం ప్రారంభించారు.2014లో రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధానిని ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత అమరావతి రాజధాని ప్రకటన జరిగింది. రైతుల స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూములను ఇచ్చారు. అదే సమయంలో హైదరాబాదులో స్థిరపడిన ఏపీ వ్యాపారులు అమరావతిలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. పెద్ద ఎత్తున భూములను కొనుగోలు చేశారు. అయితే నిధుల లేమి, అనుమతుల ప్రక్రియ, న్యాయస్థానాల కేసులను అధిగమించి అమరావతి నిర్మాణాల ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభమైంది. ఇంతలో రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగింది. అధికారం వైసీపీకి చిక్కింది. దీంతో మూడు రాజధానుల అంశం తెరపైకి వచ్చింది. అప్పటినుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం సైతం నిలిచిపోయింది. ఇక్కడకు వచ్చిన రియల్టర్లు హైదరాబాద్ వెళ్ళిపోవడం ప్రారంభించారు.ఇప్పుడు ఏపీలో కూటమి అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని కొత్త వైభవాన్ని సంతరించుకుంటుంది. త్వరితగతిన నిర్మాణాలు పూర్తయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. కూటమికి ఐదేళ్లు ఛాన్స్ఉండడం, కేంద్ర ప్రభుత్వ సహకారం సంపూర్ణంగా అంది అవకాశం ఉండడంతో శరవేగంగా నిర్మాణాలు పూర్తయ్య చాన్స్ కనిపిస్తోంది. మరోవైపు అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు విదేశాలు సైతం ఎగబడుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో హైదరాబాదులో ఉన్న రియల్టర్లు ఇప్పుడు అమరావతి వైపు చూడడం ప్రారంభించారు. గతంలో భూములు కొనుగోలు చేసిన వారు ఇప్పుడు చదును చేయడం ప్రారంభించారు. కొందరు నిర్మాణాలకు సైతం ప్లాన్ చేస్తున్నారు. వాస్తవానికి అమరావతిలో పెట్టుబడి పెట్టిన వారే హైదరాబాదులో రియాల్టర్లుగా ఉన్నారు. వారంతా ఇప్పుడు ఏపీ వైపు మొగ్గ చూపుతున్నారు. అమరావతికి వస్తున్నారు. దీంతో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గుముఖం పడుతోంది. అమరావతి రాజధాని ప్రభావం భాగ్యనగరం పై స్పష్టంగా కనిపిస్తోంది.

### అమరావతిలో మార్పుల్లేవు..

అమరావతి మాస్టర్ ప్లాన్‌లో ఎటువంటి మార్పులు ఉండవన్నారు మంత్రి నారాయణ రెండున్నరేళ్లలో అమరావతిలో మేజర్ వర్క్స్ కంప్లీట్ చేస్తామని చెప్పారు. ఖచ్చితమైన టైం బౌండ్‌తో రాజధాని పనులు పూర్తి చేస్తామన్నారు మంత్రి.రాష్ట్ర రాజధానిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు మంత్రి నారాయణ. చిన్న లిటిగేషన్ కూడా లేకుండా.. 34వేల ఎకరాలు సేకరిస్తే.. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారని మండిపడ్డారు. రైతుల కౌలు కూడా సరిగ్గా ఇవ్వలేదంటూ మంత్రి మండిపడ్డారు.మూడు ఫేజుల్లో రాజధాని పనులు పూర్తి చేస్తామన్నారు. ఫేజ్-1లో సిటీ వర్క్స్ అన్నీ పూర్తవుతాయని చెప్పారు. ఫేజ్-2లో మెట్రో నిర్మాణం, రాజధాని కనెక్టివిటీ పనులు ఉంటాయని చెప్పారు. ఫస్ట్ ఫేజ్ పనులు రెండున్నరేళ్లలో పూర్తవుతాయని అంచనా వేస్తున్నామన్నారు నారాయణ.అమరావతి మొత్తం 217చదరపు కిలోమీటర్లు అన్నారు మంత్రి నారాయణ. ఇందులో చిన్న పెద్ద కలిపి.. 3వేల 600 కిలోమీటర్ల మేర రోడ్లు ఉంటాయని చెప్పారు. రోడ్లతో పాటు.. అధికారుల నివాసాలు, సెక్రటేరియేట్ కోసం కట్టే 5 భవనాలు, అసెంబ్లీ రాజధాని నిర్మాణంలో మేజర్ పార్ట్స్ అన్నారు మంత్రి.



# 30 లక్షలకు నీట్ అమ్మేశారు

**న్యూఢిల్లీ, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్) :**

దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన నీట్ యూజీ పేపర్ లీక్ అంశంలో తవ్వేకొద్దీ విస్తుపోయే విషయాలు బయటపడుతున్నాయి. బిహార్ కేంద్రంగా పేపర్ లీకేజీ జరిగినట్లు సిట్ విచారణలో తేలినట్లు జాతీయమీడియాలో కథనాలు వస్తున్నాయి. నీట్ ప్రశ్నపత్రం లీకైనట్లు వదంతులు రాగా.. కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(%చీూ%) వాటిని తోసిపుచ్చింది. అయితే, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై దర్యాప్తునకు బిహార్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటుచేసింది. సిట్ చేపట్టిన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నీట్ పేపర్ లీక్ చేసినందుకు కొందరు అభ్యర్థులు రూ.30 లక్షల చొప్పున చెల్లించినట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.నీట్ పేపర్ లీకేజీకి సంబంధించి బిహార్‌లో ఇప్పటివరకు 14 మందిని సిట్ అధికారులు ఇప్పటికే అరెస్టు చేశారు. అదుపులోకి తీసుకున్నవారిలో బిహార్ ప్రభుత్వ విభాగంలో పనిచేసే ఓ జూనియర్ ఇంజినీర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. పేపర్ లీక్ గ్యాంగ్‌తో కలిసి అక్రమాలకు పాల్పడినట్లు, కొందరు నీట్ అభ్యర్థుల కుటుంబసభ్యులతోనూ టచ్‌లో ఉన్నట్లు.. ఆ జూనియర్ ఇంజినీర్ విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోందిమే 4న బిహార్‌లోని రామకృష్ణనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ పాఠశాలలో ఈ ముఠా నకిలీ పరీక్ష సెషన్‌ను నిర్వహించింది. ఇక్కడ సమాధానాలతో కూడిన నీట్ ప్రశ్నపత్రాలను అభ్యర్థులకు పంపిణీ చేసింది. ఈ పేపర్ కోసం కొంతరు అభ్యర్థులు రూ.30 లక్షల నుంచి రూ.32 లక్షల వరకు ముడుపులు ఇచ్చారు. మొత్తం 35 మంది అభ్యర్థులకు ఈ ప్రశ్నాపత్రాలు అందాయి. అనంతరం ఆ ప్రశ్నాపత్రాలను అదే పాఠశాలలో కాల్చివేసినట్లు విచారణలో వెల్లడైందని జాతీయ మీడియా కథనాలు వస్తున్నాయి. విచారణలో భాగంగా నీట్ పేపర్ లీక్ అయినట్లు భావిస్తోన్న పాఠశాల నుంచి కాలిపోయిన ప్రశ్నపత్రం అవశేషాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు విశ్వసనీయ సమాచారం. కేసుకు సంబంధించి విచారణ ముమ్మరంగా సాగుతోంది. మొత్తం 13 మంది నీట్ అభ్యర్థులు ఈ పేపర్ లీక్‌లో భాగస్వాములైనట్లు అధికారులు గుర్తించారు. ఇందులో నలుగురిని ఇప్పటికే అరెస్టు చేయగా.. మరో 9 మందికి తాజాగా నోటీసులు జారీ చేశారు. వీరు జూన్ 17, 18 తేదీల్లో విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. నీట్ పరీక్ష జరిగినప్పటి నుంచి అన్ని వివాదాలే కనిపిస్తున్నాయి. ఒకవైపు పేపర్ లీక్, మరోవైపు గ్రేస్ మార్కులు ఇవ్వడం, మరో కేంద్రంలో ఒక మీడియం బదులు మరో మీడియం ప్రశ్నపత్రం ఇవ్వడం ఇలా పరీక్ష రోజు నుంచి ఏదో ఒక వార్త వినిపిస్తూనే ఉంది. పేపర్ లీక్ వార్తలు కొట్టిపడేసిన కేంద్రం, ఎన్టీఏ.. వివాదం సుప్రీంకోర్టుకు చేరడంతో 1563 మంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు రద్దు చేసింది. నీట్ ఫలితాల్లో అక్రమాలపై ఆరోపణలు రావడంతో.. స్పందించిన కేంద్రం వెంటనే నలుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని వేసింది. ఈ కమిటీ విచారణ జరిపి కేంద్రానికి నివేదిక సమర్పించింది. కమిటీ ఇచ్చిన నివేదికలోని నిర్ణయాలను కేంద్రం జూన్ 13న సుప్రీంకోర్టుకు వివరించింది. పరీక్ష సమయంలో కోల్పోయిన సమయానికి పరిహారంగా గ్రేస్ మార్కులు పొందిన ఆ 1563 మంది విద్యార్థుల స్కోర్ కార్డులను రద్దు చేస్తున్నట్లు కోర్టుకు వెల్లడించింది. యూజీ పరీక్షను రద్దు చేయాలని, పరీక్ష నిర్వహణలో చోటు చేసుకున్న అవకతవకలపై న్యాయస్థానం పర్యవేక్షణలో సీబీఐ లేదా ఇతర స్వతంత్ర సంస్థతో దర్యాప్తు జరిపించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. నీట్ పరీక్ష రాసినవారిలో 20 మంది విద్యార్థులు ఈ పిటిషన్ వేశారు. ఇప్పటికే నీట్ పరీక్షలో అక్రమాలపై సుప్రీంకోర్టుతో పాటు.. వివిధ హైకోర్టుల్లో పలు పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే.

**సాల్వార్ గ్యాంగ్ పనే..**

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కావడం.. దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. బీహార్ రాజధాని పాట్నా కేంద్రంగా ఈ పేపర్ లీకేజీ జరిగిందని వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని జాతీయ మీడియా సంస్థలు పరిశోధనాత్మక కథనాలను ప్రసారం చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారంలో సాల్వర్ గ్యాంగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. సాల్వర్ గ్యాంగ్ ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్ అంటే రాష్ట్రాలలో పోటీ పరీక్షల సమయంలో పేపర్ లీ కేజీలకు యత్నిస్తుంటాయి. అభ్యర్థుల వద్ద డబ్బులు వసూలు చేసి.. వారికి ఈ పేపర్లను అమ్ముతుంటాయి. రహస్య ప్రాంతాలలో ప్రశ్నలకు సమాధానాలు ఎప్పటికప్పుడు వల్లె వేయిస్తూ ఉంటాయి. తీరా పరీక్ష సమయానికి పరీక్ష కేంద్రానికి తీసుకెళ్తుంటాయి. ఈ వ్యవహారాన్ని రెండవ కంటికి తెలియకుండా జరుపుతుంటాయి. ఈ గ్యాంగ్ కు జాతీయస్థాయిలో నెట్వర్క్ ఉంది.. ఉదాహరణకు నీట్ పరీక్షనే తీసుకుంటే.. పాట్నా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వద్ద సూపరింటెండెంట్ లకు భారీగా డబ్బు ఆశ చూపించారు. వారిని తమ వలలో వేసుకున్నారు. సూపరింటెండెంట్ లకు ప్రశ్న పత్రాలు చేతికి రాగానే వారు సాల్వర్ గ్యాంగ్ కు చేరవేశారు. ఆ ప్రశ్న పత్రాలను వివిధ సబ్జెక్టుల్లో నిపుణులైన వారితో పరిష్కరించి.. ఆ సమాధానాలను విద్యార్థులతో బట్టి కొట్టించారు. ఆ తర్వాత ఆ విద్యార్థులను నేరుగా పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకెళ్లి, పరీక్ష రాయించారు. హర్యానా లో ఒకే పరీక్ష కేంద్రంలో ఏడుగురు విద్యార్థులకు జాతీయస్థాయి ర్యాంకులు రావడం విశేషం. ఇందులో కొంతమంది విద్యార్థులకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ 717, 719 మార్కులు వేయడం అనుమానాలకు తావిస్తున్నది.ఈ సాల్వర్ గ్యాంగ్ ఇప్పుడు మాత్రమే కాదు, గతంలో బీహార్ టీచర్ రిక్రూట్ మెంట్ లోనూ ఇదే తీరుగా పని చేసింది. ఈ గ్యాంగ్ లో నితీష్ కుమార్ అనే వ్యక్తిని బీహార్ పోలీసులు పట్టుకున్నారు. అయితే అతడిని విచారిస్తే.. నీట్ వ్యవహారం బయటపడింది. అయితే ఇందులో ఇంకా ఎన్ని పెద్ద తలకాయలు ఉన్నాయో అంతు పట్టడం లేదని బీహార్ పోలీసులు అంటున్నారు. మరోవైపు నీట్ పరీక్ష రద్దుచేసి, కొత్తగా నిర్వహించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కి ఆదేశాలు ఇవ్వాలని.. 20 మంది విద్యార్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.. అంతేకాదు ఈ పరీక్షలో 620 కి మించి మార్కులు సాధించిన విద్యార్థుల నేపథ్యాన్ని పరిశీలించేందుకు ఒక స్వతంత్ర సంస్థతో పోస్ట్ ఎగ్జామ్ అనాలసిస్ నిర్వహించాలని వారు సుప్రీంకోర్టుకు విన్నవించారు..నీట్ పరీక్షలో అక్రమాల నేపథ్యంలో జూన్ 19, 20 తేదీలలో దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించేందుకు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ పిలుపునివ్వడం విశేషం.

# ఇక స్లీపర్ వందే భారత్

**చెన్నై, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్) :**

ప్రయాణికులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ ట్రైన్స్ త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి వందే భారత్ స్లీపర్ ట్రైన్స్ ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్ల కంటే వేగంగా వెళ్లే ఈ రైళ్ల ట్రయల్ రన్ త్వరలోనే చేపడతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు.వందే భారత్ ఎక్స్‌ప్రెస్ స్లీపర్ ట్రైన్స్ ట్రయల్ రన్ పూర్తి చేసుకుని ఇంకో రెండు నెలల్లో పట్టాలు ఎక్కనున్నాయి. స్లీపర్ల ఏర్పాటుతో మెరుగైన సేవలను అందించనున్నారు. మిగతా రైళ్లతో పోలిస్తే వీటిలో మెరుగైన సౌకర్యాలు ఉంటాయని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలోనే వందే భారత్ స్లీపర్ ట్రైన్ల ట్రయల్ రన్ పూర్తి చేసే పనులు వేగంగా జరుగుతున్నాయి . రెండు నెలల్లోనే మొదటి వందే భారత్ స్లీపర్ ట్రైన్ పట్టాలపైకి రానుంది. ఈ రైళ్లను బెంగళూరులోని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేస్తోంది.ఈ సంస్థ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలతో ట్రైన్‌లను అందిస్తోంది. దాదాపు 200 కి.మీ వేగంతో ప్రయాణించేలా ఈ స్లీపర్ ట్రైన్‌లను రూపొందించినట్లు తెలుస్తోంది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ స్లీపర్ ట్రైన్స్ లలో ఏసీ ఫస్ట్ క్లాస్-1, టూ-టైర్ ఏసీ 4, త్రీ టైర్ ఏసీ 11 కంపార్ట్ మెంట్‌లతో మొత్తం 16 బోగీలతో ఈ రైళ్లను తయారు చేస్తున్నారు. కేంద్రం.. ప్రధాన నగరాలు, పట్టణాల మధ్య ప్రయాణ సమాయాన్ని తగ్గించేందుకు వందే భారత్ రైళ్లను అందుబాటులోకి తెచ్చింది.ఇప్పటికే సెమీ హైస్పీడ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు దేశ వ్యాప్తంగా వివిధ మార్గాల మధ్య సర్వీసులను అందిస్తున్నాయి. మరిన్ని మెరుగైన సదుపాయలు కల్పించడంలో భాగంగా దాదాపు 40 వేల సాధారణ కోచ్ లను అధునాతన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తరహా కోచ్‌లుగా మారుస్తామని కేంద్రం గతంలోనే ప్రకటించింది.



## టార్గెట్ కొడాలి... అనిత ఫిక్స్

**విజయవాడ, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్)**

ఏపీలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. మొన్నటి ఎన్నికల్లో ఆరోపణలు ప్రత్యారోపణలతో నాయకులు తెగ హడావిడి చేశారు. మీడియాను తమ వైపు తిప్పుకున్నారు. ఎన్నికలు పూర్తయ్యాయి. ఫలితాలు వచ్చేసాయి. ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ఎన్నికల ఫలితాలలో కనీసం ప్రతిపక్ష పార్టీ లేకుండా చేశారు. గత అధికార పార్టీని కేవలం 11 స్థానాలకే పరిమితం చేశారు.. కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత కూడా ఏపీలో రాజకీయాల్లో కాక తగ్గడం లేదు. మరోవైపు చంద్రబాబు నాయుడు తన మంత్రివర్గాన్ని ప్రకటించారు. ఇందులో కీలకమైన హోం శాఖను పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత కు కేటాయించారు. తెలుగుదేశం పార్టీలో ఫైర్ బ్రాండ్ లీడర్ గా అనిత పేరు పొందారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు.. అనిత ఆ పార్టీ నాయకుల చేతిలో విమర్శలు ఎదుర్కొన్నారు. కేసులు, రకరకాల వేధింపులను చవి చూశారు. అవి సహజంగానే ఎన్నికల్లో ఆమెకు ఉపకరించాయి. సానుభూతి రూపంలో ఓట్లు పడి ఆమెను ఎమ్మెల్యేగా చేశాయి. ఇప్పుడు ఏకంగా హోం మంత్రి కావడంతో తన లక్ష్యమేమిటో ఆమె స్పష్టంగా చెప్పేస్తున్నారు. చట్టం ప్రకారం నడుచుకుంటామని.. వ్యక్తిగత కక్ష లేదని.. నాడు తమను ఇబ్బంది పెట్టిన వారు చేసిన అక్రమాలను బయటపెడతామని.. కచ్చితంగా జైల్లోకి పంపిస్తామని అనిత స్పష్టం చేస్తున్నారు.సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించి ఒక వీడియో ట్రెండ్ అవుతోంది. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ ఇటీవల నిర్వహించిన ఇంటర్వ్యూలో అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ పలు ప్రశ్నలు అనితను ఉద్దేశించి సంధించారు. " వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కేసులు కూడా చవి చూశారు. ఇలాంటప్పుడు మీరు ఏం చేయబోతున్నారు.. ఒకవేళ అధికారంలోకి వస్తే ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు" అని రాధాకృష్ణ ప్రశ్నించగా.. " ఆ వ్యక్తుల పేర్లు చెప్పమంటారా.. లేకుంటే ఇండికేషన్లు మాత్రమే సరిపోతాయా" అని అనిత సమాధానం ఇవ్వగా%ౌ%" ఇండికేషన్లు ఎందుకు నేరుగా వ్యక్తుల పేర్లు చెప్పేయండి" అంటూ రాధాకృష్ణ అన్నారు.. దానికి వంగలపూడి అనిత స్పందించారు. " మేము సిస్టం ప్రకారమే నడుచుకుంటాం. వ్యక్తిగత ద్వేషాలు ఉండవు. కక్షలు అసలు పెట్టుకునే పరిస్థితి లేదు. ఇందులో ముందుగా జైలుకు పంపించాల్సింది కొడాలి నాని గారిని" అని ఆమె బదులిచ్చారు. వంగలపూడి అనిత హోం శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత.. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీనిని టిడిపి నాయకులు తెగ ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొడాలి నాని ని అరెస్టు చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే గుడివాడలో కొడాలి నాని కొన్ని భూములను ఆక్రమించారని.. ఇన్నాళ్లపాటు ఇబ్బందులు పడిన కొడాలి నాని బాధితులు ఇప్పుడు స్వేచ్ఛగా బయటికి వస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.

## ల్యాప్‌టాప్ ఒడిలో పెట్టుకుని పనిచేసుకుంటున్నారా.. అయితే జర జాగ్రత్త!

**హైదరాబాద్ :** బీల్యాప్‌టాప్స్ ఇప్పుడు మన జీవితాల్లో విడదీయరాని భాగమైపోయాయి. ల్యాప్‌టాప్ అంటారు కాబట్టి, దీన్ని చాలామంది ఒడిలో పెట్టుకుని హాయిగా పనిచేసుకుంటూ ఉంటారు. కానీ ఇలా చేయడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు ఉంటాయట. ముఖ్యంగా పురుషుల విషయంలో ల్యాప్‌టాప్ ఒడిలో పెట్టుకోవడం వల్ల వృషణాల ఉష్ణోగ్రత పెరుగుతుంది. అంతేకాకుండా వృషణాలు ఎలెక్ట్రో మ్యాగ్నెటిక్ రేడియేషన్‌కు గురవుతాయి. ఉష్ణోగ్రత పెరుగుదల పురుషుల్లో వీర్యకణాల సంఖ్య, నాణ్యత మీద ప్రతికూల ప్రభావం చూపుతుంది. మిగతా శరీర భాగాలతో పోలిస్తే వృషణాల దగ్గర ఉష్ణోగ్రత రెండు మూడు డిగ్రీలు తక్కువగా ఉంటుంది. ఇందులో ఏ మాత్రం పెరుగుదల కనిపించినా అది పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థ మీద ప్రభావం చూపుతుంది. ఈ విషయంలో ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి. అయినప్పటికీ%ౌ% ల్యాప్‌టాప్‌లను డెస్కులపైనో, టేబుల్‌పైనో పెట్టి పనిచేసుకుంటే మంచిదని నిపుణుల సలహా.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఢిల్లీలో నీటి సంక్షోభం

**న్యూఢిల్లీ, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్) :**

ఢిల్లీ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కుంటోంది. యమునా నదికి నీటి ప్రవాహం తగ్గడంతో నీటి కోసం ఇబ్బందులు తప్పడం లేదు. నీరు దొరకక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఇదే సమయంలో నీటి సరఫరా వ్యవస్థను దుండగులు ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి ఘటనను కొన్ని ప్రాంతాల్లో జరుగుతుండగా ఢిల్లీ జల మంత్రిత్వ శాఖ కీలక చర్యలకు ఉపక్రమించిందినగరానికి వచ్చే పైపులైన్లకు పహారా కాయాలని విజ్ఞప్తి చేస్తూ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసారు. రాష్ట్రంలోని కీలకమైన వాటర్ పైపులైన్ల వద్ద మరో 15 రోజుల పాటు పోలీసు భద్రత పెంచాలని ఢిల్లీ పోలీస్ కమిషనర్ ను కోరుతున్నారు. నగరానికి జీవనాధారంగా మారిన వాటర్ పైప్‌లైన్లను కొందరు వ్యక్తులు దుర్వినియోగం చేస్తున్నారు. దానిని ఆపడం చాలా ముఖ్యం. ప్రస్తుతం నగర ప్రజలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కుంటున్నారని మంత్రి అతిశీ లేఖలో తెలిపారు.ఇదిలా ఉంటే ఆప్ ఎమ్మెల్యేలు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసేందుకు ఆయన నివాసానికి వెళ్లారు. కేంద్రమంత్రి ఆయన నివాసంలో లేకపోవడంతో ఆప్ నేతలు వెనుదిరిగారు. అనంతరం ఎమ్మెల్యే రాఖీ బిర్లా మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో నెలకొన్న నీటి కొరత సమస్యపై కేంద్ర మంత్రి దృష్టి సారించాలని కోరేందుకు వచ్చామని తెలిపారు.మరో వైపు నీటి సంక్షోభం వల్ల ద్వారకా ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎంపీ కమల్ జిత్ ఆప్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ద్వారకా ప్రాంతంలో కనీసం వాటర్ ట్యాంకర్లు కూడా అందుబాటులో లేవని ఆరోపించారు. దీంతో ప్రయివేటు ట్యాంకర్ల యజమానులు ప్రజల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. మానవత్వంతో అయినా మంత్రి అతిశీ సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.



# బీఆర్ఎస్ అధ్యక్షుడిగా హరీష్.. ప్రవీణ్..?

**హైదరాబాద్, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్) :**



భారత రాష్ట్ర సమితి ఉనికి సమస్యల్లో పడింది. అసెంబ్లీ ఎన్నికల వరకూ బలంగా ఉన్న పార్టీ తర్వాత ఒక్క సారిగా వెనుకబడిపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలు కావడం.. తర్వాత ఐదు నెలలకే వచ్చిన లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో డిపాజిట్లు గల్లంతు కావడం భారత రాష్ట్ర సమితి నేతల్ని ఒక్క సారిగా నిరాశకు గురి చేసింది. పార్టీ భవిష్యత్ పై నేతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఎమ్మెల్యేలు అంతా పక్క చూపులు చూస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో పార్టని కాపాడుకునేందుకు కేసీఆర్ ఫామ్ హౌస్‌లో మేథోమథనం జరుపుతున్నారు. తాను గౌరవాధ్యక్షుడిగా ఉండి... ఇతరులకు బాధ్యతలివ్వాలని ఆలోచిస్తున్నారని ఈ మేరకు పార్టీ కీలక నేతలతో ఆయన సంప్రదింపులు పూర్తి చేశారని చెబుతున్నారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా హరీష్ రావును నియమించాలని కేసీఆర్ అనుకుంటున్నారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ గౌరవాధ్యక్షుడిగా తాను ఉండి నడిపిస్తానని ప్రత్యక్షంగా పార్టీ ఫేస్‌గా హరీష్ రావు ఉండాలని కేసీఆర్ అనుకుంటున్నారు. ఈ మేరకు మాజీ సీఎం తనకు అత్యంత సన్నిహితులు, సీనియర్లతో సమాలోచనలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమంతోపాటు ప్రభుత్వంలో కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించిన హరీశ్‌కు బీఆర్ఎస్‌లో 'మాస్ పల్స్' తెలిసిన నాయకుడిగా పేరుంది. కేటీఆర్ కాకుండా హరీషే ఎందుకు అన్న ప్రశ్న కూడా వస్తుంది. అయితే కేటీఆర్ కన్నా హరీష్ రావే ప్రస్తుతం మంచి చాయిస్ అనుకుంటున్నారు. గతంలో హరీష్ రావును నిర్లక్ష్యం చేశారన్న ప్రచారం జరిగింది. అందుకే తరచూ ఆయన పార్టీ మారబోతున్నారన్న పుకార్లు వస్తున్నాయి. అయితే హరష్ రావు మాత్రం ఎప్పుడూ అలాంటి పుకార్లకు బలం ఇచ్చేలా వ్యవహరించలేదు. కేసీఆర్ చెప్పింది చేస్తూ వెళ్లారు. పార్టీ వ్యవహారాల్లో కేటీఆర్ చాలా కీలకంగా వ్యవహరిస్తున్నప్పటికీ ఆయన కన్నా.. ప్రస్తుత పరిస్థితుల్ని హరీష్ రావే చక్కదిద్దగలరని కేసీఆర్ గట్టి నమ్మకంగా ఉన్నారని చెబుతున్నారు. ఒక వేళ హరీష్ రావును అధ్యక్షుడిగా చేయలేకపోతే కేసీఆర్ మరో ఆలోచన చేస్తున్నారు. అదే దళిత అధ్యక్షుడు. తెలంగాణ ఉద్యమ సమయంలో దళితుణ్ని ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకోలేదు. దీనిపై ఇప్పటికీ ఇతర పార్టీల నేతలు విమర్శలు చేస్తూంటారు. ఈ కారణంగా బీఆర్ఎస్‌కు దళిత ఓటు బ్యాంక్ పెద్దగా లేదన్న అభిప్రాయం ఉంది. ఈ మైనస్‌ను చెరుపుకోవడంతో పాటు దళిత ఓటు బ్యాంక్‌ను సాధించేందుకు ప్రవీణ్ కుమార్‌నే అధ్యక్ష స్థానంలో కూర్చోబెడితే 'ఉభయ తారకం'గా ఉంటుందన్న కోణంలోనూ కేసీఆర్ సమీకరణాలు లెక్కపై చర్చలు జరుగుతున్నాయంటున్నారు. ఇలా ముందుకెళితే గతంలో ఉన్న మచ్చను పోగొట్టుకోవచ్చు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను మళ్లీ దగ్గర చేసుకోవచ్చనే వ్యూహంతో కేసీఆర్ ఉన్నారు. ప్రవీణ్ కుమార్ కు దళిత వర్గాల్లో ఆదరణ ఉంది. స్వేరో పేరుతో ఆయన ఓ దళిత యువత తో కూడిన సైన్యాన్ని కూడా నడిపిస్తున్నారు. హరీష్ రావు లేకపోతే ప్రవీణ్ కుమార్‌లను అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టి తాను గౌరవ అధ్యక్షుడిగా రాజకీయాలను నడిపే అవకాశాలపై ఇప్పుడు తీవ్ర స్థాయిలో చర్చిస్తున్నట్లు తెలంగాణ భవన్ వర్గాలు గట్టిగా చెబుతున్నాయి. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బలంగా ఉండేది. ఆ బలం అధికారంలో ఉండటం వల్ల వచ్చి చేరిన నేతల వల్ల వచ్చింది. బీఆర్ఎస్ అసలుబలం.. తెలంగాణ ఉద్యమం.. తెలంగాణ సెంటిమెంట్. కానీ రాజకీయంగా బలపడే ప్రయత్నంలో కేసీఆర్ ఇలాంటి ఉద్యమకారుల్ని చాలా మందిని దూరం చేసుకున్నారు. హరీష్ రావు లేదా ప్రవీణ్ కుమార్‌లకు బాధ్యతలు ఇస్తే వారిలో చాలా మంది వెనక్కి తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. అయితే తెలంగాణ సెంటిమెంట్ పూర్తిగా తగ్గిపోయిన సమయంలో ఉద్యమ నేతలు ఎందుకు వెనక్కి వస్తారని.. ఏ పార్టీలో కంఫర్ట్ గా ఉంటే అక్కడే ఉంటారని.. రాజకీయ భవిష్యత్ ఉందనిపిస్తేనే ఎవరైనా వస్తారని.. అలాంటి అవకాశం ఉందని ఆశలు కల్పించాల్సి ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి. అయితే కేసీఆర్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుని హరీష్ రావు లేదా ప్రవీణ్ కుమార్‌లకు ఇస్తారంటే... కేసీఆర్ మార్క్ రాజకీయాలను దగ్గరగా చూసిన వారు నమ్మడం లేదు. గతంలో ఎదురు దెబ్బలు తగిలినప్పుడల్లా కేసీఆర్ తాను రాజీనామా చేస్తానని ప్రకటించేవారు. ఆయనే ఉండాలని పార్టీ క్యాడర్ ఉద్యమం చేసేది. చివరికి క్యాడర్ కోరిక మేరకు తానే అధ్యక్షుడిగా ఉంటున్నానని ఆయన ప్రకటించేవారు. ఈ సారి కూడా అలాంటిదేదో జరుగుతోందని కొంత మంది నమ్ముతున్నారు. ఆయన వైదొలగాలంటే ఇంత చర్చ పెట్టేవారు కాదని చెబుతున్నారు. ప్రస్తుతం వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, మేధావులు, ఉద్యమ సహచరులతోపాటు పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీలు, ఇతర ప్రజా ప్రతినిధులతో లోతైన చర్చలు కొనసాగిస్తున్నారు. తన ఆలోచన బయటకు తెలియాలని.. తననే కొనసాగాలని పార్టీ క్యాడర్ నుంచి ఒత్తిడి రావాలన్న వ్యూహంతోనే కేసీఆర్ ఇలా చేస్తున్నారని .. తాను చర్చిస్తున్న వారి ద్వారా బయటకు తెలియాలనే వ్యూహమని అనుమానాలు కూడా ఉన్నాయి. త్వరలోనే పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఆ సమావేశంలో పార్టీ పూర్వ వైభవం కోసం తాను తీసుకోబోతున్న చర్యలేమిటో వివరించే అవకాశం ఉంది. అందులోనే కేసీఆర్ వైదొలుగుతారా లేకపోతే.. ఆయనే కొనసుగుతారా అన్నదానిపై స్పష్టత వస్తుంది.

# ఏరియల్ సర్వే లైన్స్‌తో ట్రాఫిక్ నియంత్రణ

**హైదరాబాద్, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ రాజధాని, విశ్వనగరం హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య వాహనదాలు నరకం అనుభవిస్తున్నారు. ఇక వర్ష పడితే కిలోమీటర్ ప్రయాణానికి కూడా గంట సమయం పడుతుంది. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్య పరిష్కాఆనికి సైబరాబాద్ పోలీసులు కొత్త విధానం అమలు చేస్తున్నారు. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలు అధిగమించేందుకు గతంలోనూ అనేక ప్రయత్నాలు చేశారు. దీంతో కొంత వరకు ట్రాఫిక్ తగ్గినా పూర్తిగా పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో కొత్త విధానాన్ని అమలు చేసేందుకు సైబరాబాద్ పోలీసులు సిద్ధమయ్యారు.ట్రాఫిక్ నియంత్రణకు ఏరియల్ సర్వేలైన్స్ ద్వారా ట్రాఫిక్ పరిష్కరించనున్నారు. ఇందుకు అత్యాధునిక సాంకేతిక ఉన్న అడ్వాన్స్‌డ్ డ్రోన్ కెమెరాలను ఉపయోగించాలని నిర్ణయించారు. 100 మీటర్ల రేడియస్‌లో నుంచి డ్రోన్ కెమెరాను ఎగురవేసి ట్రాఫిక్ జంక్షన్ దగ్గర పరిస్థితిని పర్యవేక్షించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడాయేని అంటున్నారు.హైదరాబాద్‌లోని మూడు కమిషనరేట్ల పరిధిలో అత్యంత రద్దీగాఉండే ప్రాంతం సైబరాబాద్ ఐటీ కారిడార్. ప్రతీరోజు ఇక్కడ ట్రాఫిక్ సమస్య సర్వసాధారణం. వర్షం కురిస్తే సమస్య మరింత పెరుగుతుంది. వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నారు. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకే సైబరాబాద్ పోలీసులు ఈ కొత్త డ్రోన్ టెక్నాలజీని వినియోగించనున్నారు. రద్దీగా ఉండే జంక్షన్లను టార్గెట్ చేసుకొని 100 మీటర్స్ రేడియస్ పరిధిలో ఈ డ్రోన్ కెమెరాను ఎగరవేసి ఇది చూపించే విజువల్స్ ఆధారంగా త్వరితగతిన సమస్య పరిష్కరిస్తారు.డ్రోన్ టెక్నాలజీతో ట్రాఫిక్ సమస్యతోపాటు రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా దోహదపడుతుందని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగి వెంటనే ఘటన స్థలానికి త్వరితగతిన పోలీసులు చేరుకునేందుకు ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. డ్రోన్ కెమెరాల ద్వారా ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పోలీసులు వీక్షిస్తారు. ప్రమాదం జరిగిన వెంటనే సంబంధిత పోలీసులను పంపించి ట్రాఫిక్ క్లియర్ చేయడంతోపాటు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తారు. ఇక రోడ్లపై ట్రాఫిక్ సమస్య ప్రారంభం కాగానే సమీపంలోని ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించి క్లియర్ చేస్తారు.

# పెట్టుబడి సాయం ఎలా...



**హైదరాబాద్, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో ఖరీఫ పంటల సాగు మొదలైంది. అడపదడపా కురుస్తున్న వర్షాతో రైతుల సాగుబాట పట్టారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు కసరత్తు చేస్తోంది. అయితే భూమి ఉన్న రైతుందరికీ రైతబంధు పథకం ద్వారా పెట్టబడి సాయం అందించింది. ఎకరాకు రూ.5 వేలతో ప్రారంభించి.. గత యాసంగి పంట కాలం వరకు రూ.6 వేల చొప్పన చెల్లింది. అయితే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా పేరుతో రెండు పంటలకు కలిపి రూ.15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది.ఇక రైతుభరోసాను గత ప్రభుత్వలా అందిరికీ కాకుండా వ్యవసాం చేసే రైతులకు ఇవ్వాలని నిర్ణయించింది. ఈమేరకు కసరత్తు చేస్తోంది, ప్రభుత్వ ఉద్యోగలు, ఇన్‌కమ్ ట్యాక్ చెల్లించేవారు, ఎంపీలు, ఎమ్మెల్యేతోపాటు ప్రజాప్రతినిధలకు కూడా రైతు భరోసా ఇవ్వొద్దని నిర్ణయించింది. ఈమేరకు అర్హుల జాబితాను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. వ్యవసాయ భూమి ఉన్నా పంటలు సాగు చేయకుండా కౌలుకు ఇచ్చే యజమానులకు రైతుభరోసా ఇవ్వకూడాదని నిర్ణయించింది. ఈమేరకు త్వరలో రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులతో చర్చించి దుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ఇక రైతు బీమా పథకాన్ని కూడా పంటుల సాగుచేసేవారికే వర్తింపజేయాలని భావిస్తోంది. కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనను 2020 నుంచి రాష్ట్రంలో అమలు చయడం లేదు. దీంతో రేవంత్ సర్కార్. తాజాగా రైతు బీమా అమలు చేయాలని నిర్ణయించారు. ఈమేరకు కేంద్రానికి ప్రతిపాదన పంపించగా అందుకు కేంద్రం అంగీకరించింది. పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఈమేరకు పంట రుణాల మాఫీకి సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారు. అయితే రుణమాఫీ కూడా అందరు రైతులకు కాకుండా వ్యవసాయం చేసేవారికే వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల రుణాలు మాఫీ చేయొద్దని నిర్ణయింది. ఆగస్టు 15 వరకు రుణ మాఫీ చేస్తామని రేవంత్ ఇప్పటికే పలుమార్లు వెల్లడించారు.

# ప్రజలతో మమేకయ్యే శాఖలను తీసుకున్న పవన్

**కాకినాడ, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్) :**



శాఖల కేటాయింపులో టీడీపీ మిత్రధర్మాన్ని పాటించింది. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు ముఖ్యమైన శాఖలు కేటాయించడంతో పాటు, అదే పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు నాదెండ్ల మనోహర్‌కు కీలకమైన పౌరసరఫరాల శాఖను అప్పగించింది. జనసేనకు సినీరంగంతో ఉన్న సంబంధాలు, పవన్ సినీ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారి విజ్ఞప్తి మేరకు కందుల దుర్గేష్‌కు పర్యాటకం, సినిమాటోగ్రఫీ శాఖను కేటాయించారు. జనసేనానికి హోంశాఖ, ఆర్థిక శాఖలు కేటాయిస్తారని ప్రచారం జరిగినప్పటికీ ప్రజావసరాలు, పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టిన ఆయన ప్రజలతో మమేకమయ్యే శాఖలనే ఏరికోరి ఎంచుకుని ప్రత్యేకత చాటుకున్నారు.ఆంధ్రప్రదేశ్‌కు ఉప ముఖ్యమంత్రిగా జనసేత పవన్ కల్యాణ్ ఒక్కరే కొనసాగనున్నారు. జగన్ పాలనలో నలుగురు ఉపముఖ్యమంత్రులు ఉండే వారు. అయితే ఈ సారి పార్టీలో ఎంత మంది సీనియర్లు ఉన్నా జనసేనానిని ఒక్కరినే డిప్యూటీ సీఎంగా నియమించి ఆయన ఎంత స్పెషలో స్పష్టం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఉపముఖ్యమంత్రి పదవితో పాటు ఆయన కోరుకున్నట్టుగానే కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ, పర్యావరణం, శాస్త్రసాంకేతిక శాఖల్ని అప్పగించారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖను టీడీపీకి చెందిన సీనియర్ మంత్రికి ఇవ్వాలని మొదట అనుకున్నారు. పవన్ కోరడంతో మిత్రధర్మం ప్రకారం ఆయనకే కేటాయించారు. తనకు ప్రత్యేక గుర్తింపు, సముచిత గౌరవం దక్కేలా తనను మాత్రమే ఉపముఖ్యమంత్రిని చేసి, కీలకశాఖలు ఇస్తే తీసుకోవాలన్న పవన్ అభిమతాన్ని తెలుసుకున్న చంద్రబాబు దానికి తగ్గట్టుగానే ఆయనకు సముచిత ప్రాధాన్యత కల్పించారు. సీఎం తర్వాత ఎక్కువ శాఖలు పవన్ కల్యాణ్ వద్ద ఉండటంతో సచివాలయంలోని అతిపెద్ద చాంబర్ ను ఆయనకు కేటాయించనున్నారు. ఓఎస్డీలు, సెక్రటరీలు, ఇతర అధికారులకు అనుకూలంగా ఉండేలా ఆయన ఛాంబర్ సిద్ధమవుతోంది.2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో ఇద్దరు ఉప ముఖ్యమంత్రులున్నా.. ఈ దఫా పవన్ ఒక్కరినే ఉపముఖ్యమంత్రిని చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై పవన్ కల్యాణ్‌కు ఉన్న ప్రత్యేక ఆసక్తి దృష్ట్యా ఆ శాఖను ఏరికోరి తీసుకున్నారు. 'పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం' జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటి. ఆ లక్ష్యంలో భాగంగానే అటవీ, పర్యావరణ శాఖను ఆయన ఎంచుకున్నట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి.కూటమి అధికారంలోకి రావడంలో పవన్ కల్యాణ్‌దే కీ రోల్.. దీంతో కేబినెట్‌లో జనసేనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు చంద్రబాబు.. కీలకమైన శాఖలను జనసేనకు కేటాయించారు. అందులో పవన్ కల్యాణ్ స్థాయిని ఏ మాత్రం తగ్గించకుండా డిప్యూటీ సీఎంతో పాటుగా మొత్తం ఆరు శాఖలు ఇచ్చారు. అలాగే జనసేన సీనియర్ నేత, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్‌కు ప్రాధాన్యత ఉన్నపౌరసరఫరాల శాఖను అప్పగించారు.. జనసేనకు సినీరంగంతో ఉన్న అనుబంధం, పవన్ సినీ నేపధ్యన్ని దృష్టిలో పెట్టుకున్ని ఆ పార్టీ కోరిక మేరకు కందుల దుర్గేష్‌కు పర్యటకం, సినిమాటోగ్రఫీ శాకను కేటాయించారు.వాస్తవానికి పవన్ కల్యాణ్‌కు డిప్యూటీ సీఎంతో పాటు హోం శాఖ ఇస్తారనే ప్రచారం జరిగింది. కీలక శాఖలు తీసుకునే అవకాశం ఉన్నాకూడా పవన్‌కల్యాణే వాటిని తీసుకునేందుకు ఆసక్తి చూపలేరు. ఎందుకంటే హోం, ఆర్థిక శాఖల్లో మంత్రిగా ఉంటే ప్రజలతో ఎక్కువగా ఉండే అవకాశం ఉండదు. అదే పంచాయతీ, గ్రామీణాభివృద్ధి లాంటి శాఖలైతే ప్రజలతో మమేకం అయ్యే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువ అయ్యే అవకాశం ఈ మంత్రిత్వ శాఖల్లో ఉంటుంది. అందుకే పట్టుబట్టి మరీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలను పవన్ తీసుకున్నారు. ఇక పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ, అటవీ శాఖలను కూడా ఆయన అడిగి తీసుకున్నారు.తమ పార్టీని ప్రజల్లోకి ఇంకా బలంగా తీసుకెళ్లేందుకే పవన్ కల్యాణ్ ఈ శాఖలను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. అందుకే గ్రామీణ ప్రజలతో నేరుగా అనుబంధం కలిగి ఉండే పోర్ట్‌ఫోలియోలనే తీసుకున్నారన్న చర్చ జరుగుతుంది. పాలనలో తన పవర్ ఎలా చూపిస్తారో చూడాలి.

# పోలీసుల మెడకు మునుగోడు ఉపఎన్నిక' ఉచ్చు..

**నల్గొండ, జూన్ 17, (పీపుల్స్ మోటివేషన్) :**

సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఉమ్మడి నల్లగొండ జిల్లా పోలీసులను వణికిస్తోంది. మునుగోడు బై పోల్ సమయంలో అప్పటి అధికార బీఆర్ఎస్ కు పోలీసులు అనుకూలంగా వ్యవహరించి పెద్ద మొత్తంలో డబ్బును చేరవేసినట్లు సీట్ విచారణలో బయట పడుతోంది. సీట్ దర్యాప్తు.. బీఆర్ఎస్?కు వంతపాడిన పోలీసు అధికారుల్లో వణుకు పుట్టిస్తోంది. దీంతో మునుగోడు ఉప ఎన్నిక జిల్లా పోలీసుల మెడకు ఉచ్చుగా మారుతోంది. సీట్ విచారణలో వెలుగు చూస్తున్న అక్రమాల మకిలీ జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తానికి అంటుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీట్ దర్యాప్తులో రోజుకో కొత్త అంశం వెలుగులోకి వస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థులకు అనుకూలంగా పోలీస్ పెద్దలు డబ్బులు చేరవేశారని విమర్శలు ఉన్నాయి. ఫోన్ టాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న ఐదుగురు అధికారులు గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పనిచేసిన వారే. ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు 2015లో నల్లగొండ జిల్లా ఎస్పీగా పనిచేశారు. టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు నల్లగొండలో ఓఎస్డి గా పని చేశారు. ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావులు కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు ప్రాంతాల్లో పనిచేశారు. డిఎస్పి ప్రణీత్ రావు.. ఎస్సైగా జిల్లాలో పలు ప్రాంతాల్లో పనిచేశారు. సీఐ గట్టు మల్లు కూడా నల్గొండ జిల్లాలో పనిచేశారు.ఫోన్ ట్యాపింగ్?పై సీట్ చేపట్టిన విచారణలో అనేక విస్తుపోయే అంశాలు వెలుగు చూస్తున్నాయి. అప్పటి అధికార బీఆర్ఎస్?తో అంటకాగినందుకు జిల్లాలో పనిచేసిన పోలీస్ అధికారుల మెడకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఉచ్చు బిగిస్తోంది. ఉన్నతాధికారుల ఓరల్ ఆదేశాలతో అప్పటి అధికార బీఆర్ఎస్?కు రాత్రి వేళల్లో పోలీసులు పెద్ద మొత్తంలో డబ్బును చేరవేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మునుగోడు బై పోల్?లో డబ్బు చేరవేసిన వ్యవహారం బయటపడటంతో అధికారులను చిక్కుల్లో పడేసింది. స్పెషల్ బ్రాంచ్ వ్యవహారాలను పర్యవేక్షించిన డీఎస్పీ ఆదేశాలతోనే తాను డబ్బులు చేరవేసిన వాహనానికి ఎస్కార్ట్ వ్యవహరించిన ఓ కానిస్టేబుల్ వాంగ్మూలం ఇవ్వడం అధికారుల్లో వణుకు పుట్టిస్తోంది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిందితులుగా ఉన్న పోలీస్ అధికారులు అందరూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పనిచేశారు. దీంతో ఫోన్ ట్యాపింగ్‌పై దర్యాప్తు చేస్తున్న సిట్.. రెండు నెలల కిందటే జిల్లా కేంద్రంలోని టాస్క్ ఫోర్స్?లో పనిచేస్తున్న ముగ్గురు పోలీసులను విచారించింది. ఇందులో ఒకరి వాంగ్మూలం ఆధారంగా మునుగోడు బైపోల్?లో ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎవరి డబ్బును పట్టుకున్నారు? ఎవరిని బెదిరించి వసూళ్లకు పాల్పడ్డారు? అనే అంశాలపై విచారణ చేపట్టింది. అయితే కానిస్టేబుల్ వాంగ్మూలం పోలీస్ అధికారుల మెడకు చుట్టుకుంటోంది.మునుగోడు ఉపఎన్నికల సమయంలో డబ్బును చేరవేసిన వాహనం ఎవరిదన్న కోణంలోనూ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) విచారణ జరుపుతోంది. టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా డబ్బు చేరవేత అంశాన్ని లోతుగా దర్యాప్తు చేస్తోంది. డబ్బు తరలింపుకు ఉపయోగించింది. పోలీసు అధికారులు వాహనమా? అన్న కోణంలో విచారిస్తున్నట్లు తెలిసింది. మునుగోడు ఉప ఎన్నికల్లో డబ్బు చేరవేతకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలిస్తే ఫోన్ ట్యాపింగ్ కేసుకు మరింత బలం చేకూరే అవకాశం ఉంది.ఫోన్ ట్యాపింగ్ పాల్గొన్న పోలీసులు జిల్లాలో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. విపక్ష నేతల ఫోన్లతోపాటు రైస్ మిల్లర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గంజాయి వ్యాపారులు, ఇతర పరిశ్రమల యజమానుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లుగా దర్యాప్తు బృందం గుర్తించింది. ఫోన్ ట్యాపింగ్ ఆధారంగా మిల్లర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గంజాయి వ్యాపారులను బెదిరించి కానిస్టేబుళ్లు భారీ అక్రమాలకు పాల్పడ్డారట. అక్రమ దందాలు చేసే రైస్ మిల్లర్ల నుంచి నెలవారీ మామూళ్లు, పేకాట శిబిరాల నిర్వాహకుల నుంచి వసూళ్లు చేసేవారనే ఆరోపణలున్నాయి. రౌడీ షీటర్?తో కలసి టాస్క్ ఫోర్స్ పోలీసులు భూ దందాలు, సెటిల్మెంట్లు చేసినట్లు అధికారులు నిర్ధారించారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సీట్) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఫోన్ ట్యాపింగ్ ఆధారంగా ప్రతిపక్షాల డబ్బు పట్టుకోవడం, వ్యాపారులను బ్లాక్ మెయిల్ చేయడం వంటి అంశాలను ప్రభుత్వం సీరియస్?గా తీసుకుంటే మరిన్ని అరెస్టులు ఉండే అవకాశం ఉంది. అవసరమైతే అప్పుడు పనిచేసిన ఉన్నతాధికారుల అరెస్టులు ఉండే అవకాశాన్ని కొట్టిపారేయలేమని పోలీసు శాఖకు చెందిన ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రోజురోజుకు కొత్త కోణాలు వెలుగు చూస్తుండడంతో అటు పోలీసు శాఖలో, ఇటు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం సృష్టిస్తోంది.

# హైదరాబాద్‌ను బేస్ చేసుకొని అల్లర్లు సృష్టించడానికి బిజెపి కుట్ర చేస్తుంది

- **రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
- **కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు మాజీమంత్రి పుష్పలీల**



**హైదరాబాద్ :** సెక్యులర్ దేశమైన భారత దేశం లో అన్ని మతాలకు , వర్గాలకు సమాన హక్కుకున్నాయని, కాని జంతు బాలి నిషేధం పేరుతో ఒక బ్వర్గం వారు ఎంకోవర్గం వారిపై దాడులకు పాల్పడట పట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు మాజీమంత్రి పుష్పలీల ఆందోళన వ్యక్తం చేసారు. ఎందుకు ప్రత్యక్ష నిదర్శనం నిన్న మేమేదాక్ లో జరిగిన సంఘతననే నన్నారు.సోమవారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇట్టి దాడులకు బిజెపి పార్టీ అండగానిలిచి హైదరాబాద్ ను బేస్ చేసుకొని అల్లర్లు సృష్టించడానికి బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు.వీరి పట్ల రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పుస్పలీల హెచ్చరించారు. విద్యుత్ కొనుగోళ్ల స్కామ్ లో నన్ను కూడా అరెస్ట్ చేస్తారని కేసీఆర్ కు భయం పట్టుకుందని అన్నారు.ఫోన్ ట్యాపింగ్,విద్యుత్ అక్రమాలు చేసిన నాయకులను కేసీఆర్ విదేశాల లో పెట్టి ఇక్కడికి రానియ్యకుండా అడ్డుకుంటున్నాడని పేర్కొన్నారు.కూతురు కవిత కూడా నాకు భయం అవుతుందని జైల్లో ఏడ్చిందని వాళ్ళ నాయకులే చెప్తున్నారని తెలిపారు.నన్ను ప్రధాన మంత్రి ని చెయ్యమని కాళ్ళు మొక్కి మోడీ అధికారంలోకి వచ్చిండని ఎద్దేవా చేసారు.దమ్మొంటే ఈవీఎంలు లను తీసేసి ఎన్నికలకు వెళ్ళమని రాహుల్ గాంధీ చెప్పారని,కానీ ఈవీఎం లను నమ్ముకొని గెలిచిండు మోడీకి ఆ ధైర్యం లేదన్నారు.ఉక్రెయిన్ ప్రధాని ఎలెన్ మాస్క్ కూడా ఈవీఎంల తో అత్యంత ప్రమాదం అని చెప్పిన విషయాన్ని ఈ సందర్బంగా పుష్ప లీల గుర్తు చేసారు.చత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రి ఓడిపోవడానికి ఈవీఎం కారణమని చెప్పి మరీ ప్రూవ్ కూడా చేశాడన్నారు.తెలంగాణలో బిజీపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారన్నారు.తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని,రాష్ట్ర అభివృద్ధి కొరకు పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । జూన్ । 18 । 2024



# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్

- వారికిచ్చిన హామీలను అమలు చేయాలి
- బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ డిమాండ్

**హైదరాబాద్,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ మోసం చేసిందని నిరుద్యోగ యువత ఆందోళన చేస్తోందని, యువతను రెచ్చగొట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బేషజాలకు వెళ్లకుండా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సూచించారు. గ్రూప్ 1లో వన్ ఈస్ట్ హండ్రెడ్ చొప్పున మెయిన్స్‌కు అవకాశం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఆ మాట ఎందుకు తప్పారని ప్రశ్నించారు. గ్రూప్ టూకు మరో 2 వేలు, గ్రూప్ త్రీకి మరో 3 వేల ఉద్యోగాలు జోడించి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షకు.. పరీక్షకు మధ్య కనీసం రెండు నెలల వ్యవధి ఉండాలని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా జాబ్ క్యాలండర్ ఎందుకు ఇవ్వలేదని హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ఏమైందని నిలదీశారు. డీఎస్సీని11వేలకే ఎందుకు పరిమితం చేశారన్నారు. వచ్చే ఆరు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ పూర్తి చేయాలని, కోదండరామ్ కూడా పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కోదండరామ్ భాధ్యత తీసుకుని గౌరవం నిలుపుకోవాలని, విద్యార్థుల పక్షాన ప్రజా పోరాటానికి శ్రీకారం చుడతామని హరీష్ రావు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతి, యువకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ జాడ



పత్తా లేదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రూప్ పోస్టులు పెంచాలని కోరారు, ఇప్పుడు గ్రూప్ విద్యార్థులు పోస్టులు పెంచాలని కోరితే స్పందించడం లేదన్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో పాస్ అయిన విద్యార్థులకు 1:50 కాకుండా 1:100 చొప్పున మెయిన్స్ ఎగ్జామ్‌కు అవకాశమివ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. తద్వారా ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు మేలు జరుగుతుందని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 1:100 విధానం అమలు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ సాక్షిగా చెప్పారని గుర్తుచేశారు. ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం యుతను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీయాలని అభ్యర్థులు బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చి వినతిపత్రం ఇచ్చారని చెప్పారు. గ్రూప్స్ పరీక్షలకు మధ్య వ్యవధి ఉండాలని అభ్యర్థులు కోరుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వచ్చి ఆరు నెలలయిందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని విమర్శించారు. పింఛన్ ఎప్పుడిస్తరని అవ్వతాతలు అడుగుతున్నారని చెప్పారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు క్రమం తప్పకుండా పెన్షన్ వచ్చేందని అంటున్నారని తెలిపారు. రెండు నెలల నుంచి ఆసరా పింఛన్ రావడం లేదని వెల్లడించారు. అవ్వతాతలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న పింఛన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన పేరుతో తీసుకున్న ఆరు గ్యారంటీల దరఖాస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజాపాలన ఆచరణలో ఏమైందన్నారు. పేదల పట్ల ఇంత వివక్ష ఎందుకని నిలదీశారు. ఏపీ సీఎం మొదటి సంతకంతో పింఛన్ రూ.4 వేలకు పెంచారని, మీరు ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలన్నారు. పక్కన ఆంధ్రప్రదేశ్ ఇచ్చినప్పుడు మీరెందుకు ఇవ్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వికలాంగులకు రూ.6 వేల పింఛన్ వెంటనే ఇవ్వాలన్నారు. చేనేత, గీత కార్మికులకు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ పేషెంట్లకు బీఆర్ఎస్ హాయంలో పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చామని చెప్పారు. ఇంటికి రెండు పింఛన్లు ఇస్తామన్నారని గుర్తుచేశారు. ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు ఇస్తే ఆశా వర్కర్లు ఎందుకు వైద్యవిధాన పరిషత్‌కు వస్తారని ప్రశ్నించారు. ఎన్‌హెచ్ఎం కింద 17 వేల మంది పనిచేస్తున్నారని, వారికి వెంటనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐదు నెలల నుంచి సఫాయి కార్మికులకు ఎందుకు వేతనాలు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. వెంటనే గ్రామపంచాయతీయలకు నిధులు విడుదల చేయాలన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులపై కేసీఆర్ బొమ్మ ఉందని ఇవ్వట్లేదని, 1.5 లక్షల మంది చెక్కుల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లు రోడ్లు ఎక్కుతున్నారని, 60 వేల మంది జీతాల కోసం వేచిచూస్తున్నారన్నారు. తమ హయాంలో వారికి జీతాలు ఆపలేదన్నారు.

## బెంగాల్లో ఆగివున్న రైలును ఢీకొన్న గూడ్స్

- కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌కు తీవ్ర ప్రమాదం
- మూడు బోగీలు ధ్వంసం..15మంది మృతి
- సహాయక చర్యలకు ఆదేశించిన సిఎం మమతా, కేంద్రమంత్రి వైష్ణవి అశ్విన్



**కోల్‌కతా,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

పశ్చిమ బెంగాల్లోని రంగపనీర్ స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి వేగంగా వచ్చిన గూడ్స్ రైలు ఢీకొట్టింది. దీంతో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలు వెనుక మూడు బోగీలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులు మృతి చెందగా, 60 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సీల్దాకు వెళ్తున్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ సిలిగురి దాటిన తర్వాత రంగ్‌పనీర్ స్టేషన్ సమీపంలో ప్రమాదానికి గురైందని చెబుతున్నారు. ఈ ప్రమాదంలో రైలు వెనుక భాగంలో ఉన్న మూడు బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో రెండు ప్రయాణీకుల బోగీలు, ఒక పార్శిల్ బోగీ దెబ్బతిన్నట్లు రైల్వేశాఖ నుంచి సమాచారం అందింది. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా, క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకెళ్లారు. రెస్క్యూ టీమ్‌లు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో ఆ ప్రాంతంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించి చీ వేదికగా ఓ పోస్ట్ చేశారు. డార్జిలింగ్ జిల్లాలోని ఫన్‌సిదేవా ప్రాంతంలో జరిగిన విషాద రైలు ప్రమాదం గురించి తెలుసుకుని షాక్ అయ్యానని తెలిపారు. కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ నేపథ్యంలో వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు రెస్క్యూ, రికవరీ, వైద్య సహాయం కోసం స్థలానికి చేరుకున్నాయని, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారని వెల్లడించారు. వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు ప్రారంభించినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. కాంచన్‌జంగా ఉన్న అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తే ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో తెలుస్తోంది . ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్ఎఫ్ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. రైల్వే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

## రైలు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటన**

**మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పున సాయం ప్రకటన**

**కోల్‌కతా,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

పశ్చిమ బెంగాల్‌లో సోమవారం ఉదయాన్నే ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు రైళ్లు ఢీ కొన్న ఘటనలో మృతుల సంఖ్య 15కి చేరింది. దాదాపు 60 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'డార్జిలింగ్‌లో జరిగిన రైలు ప్రమాదంలో పలువురు మరణించిన వార్త బాధ కలిగించింది.మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని రాష్ట్రపతి ఎక్స్‌లో పేర్కొన్నారు. రైలు ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ సైతం విచారం వ్యక్తం చేశారు. 'బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదం బాధాకరం. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి' అని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి 2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గాయపడిన వారికి రూ.50వేలు ఇస్తామని పీఎంఓ తెలిపింది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సెల్దాకు బయల్దేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును న్యూజల్‌పాయ్ గుడి జంక్షన్ సమీపంలోని రంగపాని స్టేషన్ వద్దకు రాగానే అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు బోగీలు చెల్లాచెదురయ్యాయి. పరిస్థితిని సీఎం మమతా బెనర్జీ సమీక్షించారు. బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కాగా.. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఇంకా పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

## స్పీకర పదవి కోసం కసరత్తు

**ప్రచారంలో అయ్యన్న పాత్రుడి పేరు**

**అమరావతి,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువు దీరినందున ఇక స్పీకర్ ఎవరన్న చర్చ సాగుతోంది. సమర్థులైన వారే స్పీకర్‌గా ఉంటే మంచింది. ఈక్రమంలో సమర్థులకు పదవులు ఇచ్చేందుకు బాబు కసరత్తు చేస్తున్నట్లుగా సమాచారం. మాజీమంత్రి , సీనియర్ నేత అయ్యన్న పాత్రుడుకు స్పీకర్ పదవి ఇచ్చే అవకావం ఉందని ప్రచారం సాగుతోంది. మంత్రి పదవి రాకపోవడంతో ఆయన కొంత ఆసంతృప్తిలో ఉన్నారు. దీంతో ఆయనకు స్పీకర్ పదవి వస్తుందని అంటున్నారు. ఈ క్రమంలో జనసేనకు మరో కీలక పదవి వరించే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఇప్పటికే మంత్రివర్గంలో జనసేనకు సముచిత స్థానం కల్పించారు. మూడు మంత్రిపదవులు ఇచ్చారు. పవన్ కల్యాణ్‌కి ఉప ముఖ్యమంత్రి చేశారు. ఈ క్రమంలోనే మరో కీలకమైన బాధ్యతను జనసేన నేతలకు అప్పగించాలని చంద్రబాబు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. జనసేన 21 ఎమ్మెల్యే స్థానాల్లో విజయం సాధించింది. దీంతో వాళ్లకు మూడు మంత్రిపదవులు దక్కాయి. దీంతోపాటు ఉప ముఖ్యమంత్రి పదవి కూడా వరించింది. ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ పదవిని కట్టబెట్టాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారు. ఈ రేసులో తాడేపల్లి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఉన్నట్టు తెలుస్తోంది. చివరి నిమిషంలో లోకం మాదవి పేరు కూడా పరిశీలనలోకి వచ్చింది. ఇప్పటి వరకు స్పీకర్ ఎవరనేది తేలలేదు. చాలామంది పేర్లు వినిపిస్తున్నప్పటికీ అయ్యన్న పాత్రుడు పేరు దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. తన సన్నిహితుల వద్ద కూడా ఈ విషయాన్ని అయ్యన్న ప్రస్తావించినట్టు చెప్పుకుంటున్నారు. స్పీకర్ పదవి అయ్యన్నకు దాదాపు ఖరారు అయిపోయిందని అంటున్నారు. ఇప్పుడు డిప్యూటీ కూడా బుద్దప్రసాద్, బొలిశోట్టి, లోకం మాధవిలో ఒకరి ఖరారు కానుంది. బుధవారం నుంచి తొలి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. మొదట ప్రొటెం స్పీకర్‌గా సీనియర్ నాయకుడు ఉంటారు. ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయిస్తారు. అనంతరం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎంపిక జరుగుతుంది. మరోవైపు చీఫ్‌విప్ పదవి టీడీపీ సీనియర్ నేత దూళ్లిపాళ్ల నరేంద్రకు ఇవ్వనున్నారని సమాచారం.



## రుషికొండ కట్టడాలపై దుష్ప్రచారం

**ప్రముఖులు వచ్చినప్పడు ఉండడానికి నిర్మాణం**

**మాజీమంత్రి అమర్‌నాథ్ వెల్లడి**

**విశాఖపట్టణం,జూన్17(పీపుల్స్ మోటివేషన్):**



ఋషికొండపై జగన్ నిర్మించిన కట్టడాలపై తెలుగుదేశం పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, జగన్ సొంత భవనాల్లా రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, రుషికొండ భవనాలపై వాస్తవాలను ప్రజలను గమనించాలని వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ అన్నారు. టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రుషికొండ భవనాలపై చేసిన వ్యాఖ్యలపై స్పందించిన అమరనాథ్ సోమవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. నాలుగు నెలల క్రితమే రుషికొండ భవనాలను ప్రారంభించామని, ఆ భవనాలను ఎలా ఉపయోగించుకోవాలో ప్రభుత్వం ఆలోచన చేయాలని సూచించారు. ౼ాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్ విశాఖ పర్యటనకు వచ్చిన సందర్భంలో రుషికొండ భవనాలను వినియోగించుకోవాలని, రుషికొండపై కట్టిన భవనాల్లో జగన్ మోహన్ రెడ్డి ఉండరని అమరనాథ్ అన్నారు. విశాఖను రాజధానిగా ప్రకటన చేసిన తర్వాత రుషికొండ నిర్మాణంపై త్రీ మెన్ ఐఏఎస్ అధికారులతో కమిటీ వేశారని, ఆ కమిటీ నివేధిక ఇచ్చిన తరువాతే రుషికొండ భవనాలను నిర్మించారని తెలిపారు. టీడీపీ నేతలు జగన్‌పై, ఆయన కుటంబంపై బురద జల్లాలని చూడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు ఎంత ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసునని అమరనాథ్ అన్నారు. హైదారాబాద్‌లో ఇల్లు నిర్మించుకునే సమయంలో చంద్రబాబు ప్రైవేట్ హోటల్‌లో ఉండి కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని విమర్శించారు. అమరావతిలో చంద్రబాబు తాత్కాలిక భవనాలు నిర్మిస్తే, వైఎస్ జగన్ రుషికొండ పై శాశ్వత భవనాలు నిర్మించారన్నారు. ఇప్పటికైనా టీడీపీ నేతలు ప్రజలను తప్పు తోవ పట్టించే ప్రయత్నం మానుకోవాల న్నారు. రుషికొండపై ఉన్నవి ప్రభుత్వ భవనాలని గుర్తించాలన్నారు. గీతం యూనివర్సిటీ భూ ఆక్రమణలను గంటా శ్రీనివాసరావు చూపిస్తే బాగుండేదని అమరనాథ్ అన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation



# రాజ్‌తరుణ్...భలే ఉన్నాడే



రాజ్ తరుణ్, మనీషా కంద్కూర్ జంటగా జె శివసాయి వర్ధన్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'భలే ఉన్నాడే'. డైరెక్టర్ మారుతి సమర్పణలో ఎన్వీ కిరణ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్‌తో పాటు ఒక సాంగ్‌తో ఇంప్రెస్ చేసిన టీమ్.. తాజాగా ఈ మూవీ నుంచి 'సెట్ అవుతుందా' అంటూ సాగే సెకండ్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. శేఖర్ చంద్ర కంపోజ్ చేసిన ఈ మెలోడీకి కృష్ణ కాంత్ క్యాచీ లిరిక్స్ రాశాడు. కపిల్ కపిలన్ పాడిన విధానం ఆకట్టుకుంది. 'ఏమవునో ఏమవునో.. ఈ జంట ఏమవునో.. ఎందాక సాగేనో ఈ పయనం తెలుసా.. అణకువతో ఉంటారే ఒకరు.. కల కంటూ ఉంటారు ఇంకొకరు.. ఈ జంట కలిసేదేలా.. సెట్ అవుతుందా పెయిర్.. రైటో రాంగో వీరు.. మిస్టరీ వీడేదెప్పుడో తెలుసా..ఇద్దరి లోకాలే వేరు.. ఎవరు తగ్గేలా లేరు.. గమ్యం చేరే దారే తెలుసా' అంటూ సాగిన పాటలో రాజ్ తరుణ్, మనీషా జంట ఎలా కలుసుకుంటారనే దానిపై ఆసక్తిని పెంచేలా ఉంది. సింగీతం శ్రీనివాస్, అభిరామి, లీలా శాంసన్, వీటీవీ గణెశిష్, హైపర్ ఆది, కృష్ణ భగవాన్, గోపరాజు రమణ, శ్రీకాంత్ అయ్యంగార్, సుదర్శన్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ రిలీజ్ డేట్‌ను త్వరలోనే అనౌన్స్ చేయనున్నారు.

# పుష్ప-2 వాయిదా తప్పదా ?

పాన్ ఇండియా, గ్లోబల్ మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మోస్ట్ అవెయిటెడ్ టాలీవుడ్ సినిమా పుష్ప ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సీక్వెల్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 15న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే కొన్ని రోజులుగా సినిమా విడుదల వాయిదా పడుతుందంటూ వార్తలు షికార్లు చేస్తున్నాయి. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమాకు సంబంధించిన చాలా వర్క్ పెండింగ్‌లో ఉండటమే వాయిదాకు కారణమని టాక్ నడుస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇటీవలే లాంఛ్ చేసిన కపుల్ సాంగ్ సూసేకి పాట తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. యూట్యూబ్‌లో 100 మిలియన్లకుపైగా వ్యూస్, 1.67 మిలియన్లకుపైగా లైక్స్‌లో నంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్‌లో నిలిచిందని తెలిసిందే. దీంతోపాటు ఫస్ట్ సింగిల్ పుష్ప పుష్ప సాంగ్ కూడా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




## వరుణ్ ఫెయిల్యూర్ హీరో కాదు

### ఎమోషనల్ అయిన భార్య వితిక

వరుణ్ సందేశ్ ఫెయిల్యూర్ హీరో అని కొందరు అనడంపై ఆయన భార్య వితిక ఎమోషనల్ అయ్యారు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చిన వరుణ్ గత 17 ఏళ్లుగా సినిమాలు చేశారని చెప్పుకొచ్చారు. సినిమాలు వద్దనుకుని అన్నీ సర్దుకుని వెళ్తే వాళ్లు ఫెయిల్యూర్. కానీ వరుణ్ మాత్రం చిత్రపరిశ్రమనే నమ్ముకుని సినిమాలు చేస్తున్నారని వితిక తెలిపింది. ఎదోక రోజు వితిక హిట్ కొడుతారంటూ వితిక ఎమోషనల్ అయ్యారు. వరుణ్ సందేశ్ హీరోగా నింద అనే సినిమా తెరకెక్కుతుంది. ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజేష్ జగన్నాథం నిర్మాతగా, దర్శకుడిగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను 2024 జూన్ 21వ తేదీన రిలీజ్ చేయనున్నారు. మూవీ ప్రమోషన్ లో భాగంగా మేకర్స్ ఆదివారం రోజున ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వితిక కూడా హాజరయ్యారు. నింద సినిమాలో శ్రేయారాణి, ఆనీ, క్యూ మధు హీరోయిన్లుగా నటిస్తోన్నారు. తనికెళ్ల భరణి, భద్రమ్, సూర్య, చత్రపతి శేఖర్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన హ్యాపీడేస్ సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోగా ఎంట్రీ ఇచ్చాడు వరుణ్ సందేశ్. ఆ తరువాత కొత్త బంగారులోకం, ఏమైంది ఈవేళ, చమ్మక్ చల్లో వంటి చిత్రాలు మంచి హీరోగా నిలబెట్టాయి. ఆ తరువాత కథల ఎంపికలో జాగ్రత్తగా వ్యవహరించడంతో చాలా ఫెయిల్యూర్స్ వచ్చాయి.

## థాయిలాండ్ బయలుదేరిన దేవర

జూ.ఎన్టీఆర్ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. 'దేవర' సినిమా కీలక షెడ్యూల్‌ను గోవాలో పూర్తి చేసుకుని ఇటీవల హైదరాబాద్ చేరుకున్నారు. సోమవారం తాజా షెడ్యూల్ కోసం థాయిలాండ్ పయనమయ్యారు. అక్కడ ఓ పాట, కీలక సన్నివేశాలు చిత్రీకరణ చేయనున్నారని సమాచారం.. ఆయనతోపాటు భార్య లక్ష్మీ ప్రణతి, పిల్లలు కూడా వెళ్లారు. ఆదివారం సాయంత్రం కథానాయిక జాన్వీకపూర్ కూడా థాయ్‌ల్యాండ్‌కు బయలుదేరారు. ఎయిర్‌పోర్ట్‌కి వెళ్తున్న ఈ ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అభిమానులు ఆ వీడియోలను షేర్ చేస్తున్నారు. అయితే షూటింగ్‌తోపాటు తన కుటుంబంతో సరదాగా గడపడానికి కూడా ట్రిప్ వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. సరైన హిట్ కోసం కొరటాల శివ శాయశక్తులు ప్రయత్నాలు చేస్తున్నారు. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని సుధాకర్ మిక్కిలినేని, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రుతీ మరాఠే, ప్రకాశరాజ్, మురళీశర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మొదటి భాగాన్ని సెప్టెంబర్ 27న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.




# మల్టీస్టారర్ మూవీలో నాగశౌర్య



త్వరలోనే ఒక పెద్ద మల్టీ స్టారర్ సినిమా ప్రారంభం కానుంది అని తెలుస్తోంది. ఇందులో మలయాళం సూపర్ స్టార్ దుల్కర్ సల్మాన్, తెలుగు నటుడు నాగశౌర్యలతో పాటుగా రష్మిక మందన్న కూడా ప్రధాన పాత్రలో ఒక మల్టి స్టారర్ సినిమా మొదలవబోతోంది అని, ఈ సినిమాని ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారని తెలుస్తోంది. ఈ సినిమాకి దర్శకుడిగా ఒక యువకుడు రవి అనే అనే ఒక యువకుడు పరిచయం అవుతున్నట్టుగా సమాచారం. రవి ఇంతకు ముందు దర్శకుడు పరశురామ్ దగ్గర ఒక సినిమాకి పని చేసినట్టుగా తెలుస్తోంది. అతని ఒక కొత్త కథని రాసుకొని అది దుల్కర్ సల్మాన్ కి వినిపించినట్టుగా తెలుస్తోంది. దుల్కర్ కి ఆ కథ నచ్చి వెంటనే ఆ సినిమా చేద్దామని చెప్పారని, ఆ తరువాత నాగ శౌర్య కూడా అందులో ఒక ప్రధాన పాత్రలో కనపడతారని, వీరికి తోడుగా నేషనల్ క్రష్ రష్మిక మందన్న కూడా ఇంకో ప్రధాన పాత్రలో కనిపించబోతోంది తెలిసింది. కథ వినగానే పైన చెప్పిన నటీనటులు ఎంతో ఆసక్తికాగా ఈ సినిమా చెయ్యాలన్న కుతూహలం కనబరిచారని తెలుస్తోంది. వీరితో పాటుగా ఇందులో ఇంకొక కథానాయిక కూడా ఉంటుందని, అలాగే ప్రముఖ క్యారెక్టర్ నటులు రమ్య కృష్ణ, సత్య రాజ్, రావు రమేష్ లతో పాటు ఇంకా ప్రముఖ క్యారెక్టర్ నటులు ఇందులో ఉంటారని తెలుస్తోంది. ఈ సినిమా ఒక హై బ్జడెట్ సినిమాగా రూపు దిద్దుకుంటోందని, ఈ సినిమా కథకి చాలామంది నటులు అవసరం ఉందని కూడా తెలిసింది. దర్శకుడు రవి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నదని, కొత్తవాడైన అతనికి కథపై చాలా క్లారిటీ ఉందని, అలాగే సినిమా ఎలా చెయ్యాలో కూడా ఇంకా క్లారిటీ ఉందని, ఈ సినిమాకి స్క్రీన్ ప్లే ప్రధానంగా ఒక ఆకర్షణ అని, అందుకే ఇదొక మల్టి స్టారర్ సినిమాగా తెరకెక్కించనున్నాడని అర్థం అవుతోంది.

# కత్తిలా దూసుకు వస్తున్న ప్రీతి ముకుందన్



కొత్త సినిమా హీరోయిన్ల జాబితాలో ఇప్పుడు ముకుంద కూడా చేరింది. ప్రస్తుతం మలయాళ సినీ ఇండస్ట్రీలో అనశ్వర రాజన్, మమితా బైజు.. కన్నడ నాట రుక్మిణీ వసంత్ , సప్తమి గౌడ వంటి నవ కథానాయికలు వరుస చిత్రాలతో దుమ్ము రేపుతున్నారు. అదే కోవలో బాలీవుడ్‌లో రష్మిక , కృతి సనన్ , తమిళంలో ఇవానా, ప్రియాంక మోహన్ కుర్రకారు కలల రాణులుగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలుగు నాట అయేషా ఖాన్ , ప్రీతి ముకుందన్ ఆ జాబితాలో చేరారు. ఇప్పటికే అయేషా ఖాన్ పాత్రతో సంబంధం లేకుండా ఐటం సాంగ్స్, చిన్న క్యారెక్టర్స్‌తో తెలుగులో అర డజన్ చిత్రాల వరకు చేస్తుండగా.. రీసెంట్‌గా వచ్చిన ఓం భీం భుష్ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన ప్రీతి ముకుందన్ క్రమంగా వరుస ఛాన్సులను దక్కించుకుంటూ అగ్ర స్థానానికి చేరేలా కనిపిస్తోంది. తాజాగా అమె నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం కన్నప్ప నుంచి అమె స్టిల్స్ బయటకి వచ్చాక ఇప్పుడు అందరి దృష్టి ఈ అమ్మడిపై పడింది. గత నెలలో ఈ అమ్మడు తమిళంలో కెవిన్‌తో నటించిన స్టార్ అనే సినిమాతోనూ ఆకట్టుకుని అందరి అటెన్షన్‌ను తన వైపు తిప్పుకుంది. తమిళనాడుకు చెందిన ప్రీతి ముకుందన్ మంచి క్లాసికల్ డ్యాన్సర్. ఇప్పటికే చెన్నై షాపింగ్ మాల్ వంటి చాలా షోరూంస్ ప్రమోషన్స్ కార్యక్రమాలతో తమిళ, తెలుగు నాట బాగా పాపులర్ అయింది. ఈ క్రమంలోనే ఇటీవలే శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీం బుష్ చిత్రంతో హీరోయిన్‌గా ఆరంగేట్రం చేసింది. ఆ వెంటనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పలో అవకాశం దక్కించుకుంది. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయగా అందులో ప్రీతి విజువల్స్ అందరినీ మెస్మరైజ్ చేశాయి. చాలామంది ఇందులో ప్రభాస్ లుక్స్ తర్వాత ఈ అమ్మడి గురించే ఎక్కువగా మాట్లాడు కుంటున్నారంటే అతిశయోక్తి కాదు. దీంతో యూత్ ఎవరీ ప్రీతి అంటూ సెర్చ్ చేస్తున్నారు. ఈ అమ్మడు రాబోవు రోజుల్లో అగ్ర స్థానానికి వెళ్లే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయంటూ కామెంట్స్ చేస్తున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com